ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -35 పేజీలు - 08 వెల - 06/- శనివారం 17 మే 2025



# ట్రైలర్ మాత్రమే

## అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం

- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి



భుజ్,**మే 16(రిపబ్లిక్ న్యూస్)** దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. మిగతా 2లో

## ఈసారి దాడి చేస్తే పాకిస్థాన్ కు

# అదే చివరి రోజు

## విజయవాడ తిరంగా ర్యాలీలో సిఎం చంద్రబాబు

- విజయవాడలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో ర్యాలీ
- దేశభక్తి నినాదాలతో మార్మోగిన విజయవాడ వీధులు
- ఉగ్రవాదంపై పోరాడే సైన్యానికి సెల్యూట్ అన్న చంద్రబాబు
- దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్న పవన్ కల్యాణ్

విజయవాడ,**మే 16(రిపబ్లిక్ న్యూస్)** తీవ్రవాదం రూపంలో ఎవరూ దేశంలో అడుగుపెట్టినా వారికదే చివరిరోజు అవుతందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. జాతి పునర్నిర్మాణంలో అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతమాత కీర్తి ప్రతాపాన్ని చాటుతూ తిరంగా ర్యాలీ చేపట్టామని చంద్రబాబునాయుడు తెలిపారు. విజయవాడలో శుక్రవారం భారీ తిరంగా ర్యాలీ జరిగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద తిరంగా ర్యాలీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. మిగతా 2లో



## ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్



2లో

- రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్
- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్

# సోలార్ దే భవిష్యత్

- అనంతపురం జిల్లాలో రెన్యూ పవర్ భారీ ప్రాజెక్టుకు భూమిపూజ
- రూ.22 వేల కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ నిర్మాణం
- మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏపీని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి

అనంతపురం,**మే 16(రిపబ్లిక్ న్యూస్)**
మన నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా.. భారతదేశానికి మొత్తం సరఫరా చేస్తామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ సోలార్ ప్రాజెక్ట్ ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గుతాయన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ మాత్రమే కాదు ఉద్యమం అని పేర్కొన్నారు. భారత క్లీన్ ఎనర్జీ విప్లవానికి శంకుస్థాపన చేశాం అని, ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీకి అనుగుణంగా ప్లాజెక్ట్ రూపకల్పన చేశామని చెప్పారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకొస్తామన్నారు. మిగతాది 2లో...




## పాక్ పరిస్థితే ఎపికి దాపురిస్తోంది

ఏడాదిగా ప్రభుత్వ హనీమూన్ ముగిసింది
మాజీమంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం,**మే 16(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా.. పాకిస్తాన్ అయిపోతుంది అంటూ మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.. సంపద సృష్టిస్తామని అన్నారు కదా.. ఇప్పుడు ఏమి అయ్యిందని ప్రశ్నించారు.. ఇక, వరి ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం ఫెయిల్ అని ఫైర్ అయ్యారు మిగతాది 2లో...

# చర్చలకు సిద్ధం

## కానీ కశ్మీర్‌పై చర్చ జరగాలి

### : పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

**మే 16(రిపబ్లిక్ న్యూస్)**
భారత్‌తో శాంతి చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ గురువారం ప్రకటించారు. అయితే, ఈ శాంతి చర్చలకు కాశ్మీర్ అంశం కూడా ఒక షరతుగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పంజాబ్ ప్రావిన్స్‌లోని కమ్రా వైమానిక స్థావరంలో సైనికాధికారులు, జవాన్లతో ముచ్చటించిన సందర్భంగా షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న సైనిక ఘర్షణల నేపథ్యంలో పాక్ ప్రధాని ఈ ప్రతిపాదన చేయడం గమనార్హం."శాంతి కోసం మేం భారత్‌తో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నాం" అని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. ఈ చర్చలకు కశ్మీర్ అంశం కూడా ఒక ముఖ్యమైన షరతు అని ఆయన పునరుద్ఘాటించారు. మిగతా 2లో



## నెలరోజుల పాటు

# యోగా మంత్

- అంతర్జాతీయ యోగా డే
- మే 21నుంచి జూన్ 21 వరకు కార్యక్రమాలు
- జూన్ 21న యోగడేకు ప్రధాని రాక
- అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు



అమరావతి,**మే 16(రిపబ్లిక్ న్యూస్):** రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశర చేశారు. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలన్నారు. జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజుల పాటు- యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని మోదీ యోగాసనాలు వేస్తారని, ఆర్‌కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహించనున్నట్టు- వెల్లడించారు. మిగతాది 2లో...

# ఇద్దరు పెద్దల అరెస్ట్

- మద్యం కుంభకోణంలో కీలక పరిణామం
- బాలాజీ కస్టడీ పిటిషన్‌పై విచారణ 19కి వాయిదా
- మద్యం కేసులో ఈడీ ఎంట్రీ, కసిరెడ్డి వాంగ్మూలానికి పిటిషన్

విజయవాడ,**మే 16(రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రంలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్‌లు కొనసాగుతోన్నాయి. తాజాగా ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితోపాటు- మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని సిట్ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వీరిద్దరిని అరెస్ట్ చేసినట్లు సిట్ అధికారులు అధికారింగా ప్రకటించారు. మిగతాది 2లో...





# రక్షణ బలగాలకు సంఘీభావం

ఆలయాల్లో పూజలు..సర్వమత ప్రార్థనలు
-జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి



2లో

# ఈసారిదాడి చేస్తే పాకిస్థాన్ కు అదే చివరి రోజు

**(మొదటి పేజి తరువాయి)**

ఈ కార్యక్రమంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, కార్యకర్తలు, విజయవాడ నగరవాసులు భారీగా పాల్గొన్నారు. జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీకి నగరవాసులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలకు దేశం సిద్ధమని ప్రపంచంలోని ఉగ్రవాదులకు హెచ్చరిక కావాలని సీఎం చంద్రబాబు అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశంలో పాకిస్థాన్ వల్ల ఎప్పుడు ప్రశాంతత చూడలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతుంటే పాకిస్థాన్ చూసి ఓర్వలేక పోతుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే బోర్డర్‌లో దేశాన్ని కాపాడుతున్న సైనికులతోనేనని తెలిపారు. దేశం కోసం పోరాడిన మురళీనాయక్ లాంటి సైనికులు దేశానికి నిజమైన నాయకులని చెప్పారు. చనిపోతే సైనికుడిగా దేశం కోసం పోరాడిన మురళీ నాయక్‌లాగా చనిపోవాలని అన్నారు. సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దని... సినిమా హీరోలంతా దేశాన్ని నడిపేవారు కాదని అన్నారు. వాళ్లంతా ఎంటర్‌-టైన్ చేసేవాళ్లు మాత్రమేనని చెప్పారు. శాంతి వచనాలు ఇక పని చేయవని అన్నారు. పాకిస్థాన్ వాళ్లు తమ దేశంలోకి వచ్చి కొడితే ... వాళ్ల సరిహద్దు దాటి వారి ఇళ్లల్లోకి వచ్చి తాము కొడతామని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. భారతదేశానికి తమ ఐక్యమత్యాన్ని చాటేందుకు తిరంగా యాత్రకు ప్రజలు భారీగా తరలి వచ్చారని



ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. 2014 సంవత్సరం నుంచి సమర్ధవంతమైన నాయకత్వం దేశానికి లభించిందని గుర్తుచేశారు. దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తే.. ఎదురుదాడి చాలా తీవ్రంగా ఉంటు-ందని హెచ్చరించారు. ఇటీ-వల మన వాళ్లను ఉగ్రవాదులు పొట్టన పెట్టు-కున్న ఘటనకు పాకిస్థాన్‌కు జవాబు ధీటు-గా ఇచ్చామని దగ్గుబాటి పురంధేశ్వరి ఉద్ఘాటించారు. మన పౌరులపై పాకిస్థాన్ దాడులు చేస్తే.. వారి స్థావరాలను ధ్వంసం చేశాం. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు, ప్రధాని మోదీకి సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టాం. ఈ యాత్రకు అందరూ స్వచ్ఛందంగా వచ్చారు. మన రాష్ట్రానికి చెందిన ముద్దుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో ధీ-టైన సమాధానం ఇచ్చారు. ఉగ్రవాదం .. చర్చలు సమాంతరంగా వెళ్లలేవు.. ఉగ్రవాదం .. వాణిజ్యం సమాంతరంగా వెళ్లకూడదని మోదీ స్పష్టంగా చెప్పారు. నీరు, రక్తం కూడా సమాంతరంగా పారలేవనే ధృడమైన అభిప్రాయాలను ప్రధాని మోదీ సందేశాన్ని పొరుగు దేశానికి ఇచ్చారు. పాకిస్థాన్ నేడు తోకముడిచి మన ప్రభుత్వానికి సింధూ జలాలను వదలాలని లేఖ రాసింది. మన దేశం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటు-న్న నేపథ్యంలో సైనికులకు అండగా ఉంటూ మన ప్రజలంతా సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో సైనికులకు, మోదీకి ప్రజలంతా అండగా ఉండాలని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.

# ఇద్దరు పెద్దల అరెస్ట్

**(మొదటి పేజి తరువాయి)**

వరుసగా మూడు రోజుల పాటు వీరిని సిట్ అధికారులు విచారించి... అనంతరం అరెస్ట్ చేశారు. మరోవైపు మందస్తు బెయిల్ కోసం వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశారు. వీరి పిటిషను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంతో.. వీరి అరెస్ట్ అనివార్యమైంది. ఈ క్రమంలో వైకాపా హయాం నాటి మద్యం కుంభకోణం కేసులో ఒకేసారి రెండు పెద్ద వికెట్లు- పడ్డాయి. సుదీర్ఘ విచారణ తర్వాత నాటి సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. 3 రోజుల పాటు- ప్రశ్నించిన సిట్ బృందం మద్యం కేసులో వీరి పాత్రపై స్పష్టత తీసుకున్న తర్వాత ఇద్దరినీ అరెస్టు చేసినట్టు సాయంత్రం ప్రకటించింది. ఉదయం నుంచి 9గంటల పాటు- ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ విచారించింది. వీరిద్దరూ ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు 3 రోజులుగా విచారించారు. వైకాపా హయాంలో జరిగిన వేల కోట్ల మద్యం కుంభకోణంలో.. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది. ఈ కేసులో ఏ 33 నిందితుడుగా ఉన్న గోవిందప్ప మంగళవారం అరెస్టయిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి సుప్రీం ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేసింది. పిటిషనర్లకు వ్యతిరేకంగా అన్ని సాక్ష్యాలు ఉన్నాయని తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని పేర్కొంది. వీరికి గతంలో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ తీర్పును ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం విచారణ జరిపింది. ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు- అవుతుందని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పింది. రెగ్యులర్ బెయిల్‌కు అ÷-లపై చేస్తే నిబంధనలు, మెరిట్స్ ప్రకారం హైకోర్టు, ట్రయల్ కోర్టులు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

# నెలరోజుల పాటు యోగా మంత్

**(మొదటి పేజి తరువాయి)**

యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సీఎం అన్నారు. ప్రతి గ్రామంలో యోగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా డే చరిత్రలో నిలిచి పోవాలని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రికార్డు సృష్టించేలా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగాడేకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఏపీవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు- యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. విశాఖపట్నంలో లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాసనాలు చేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహిస్తున్నట్లు- ప్రకటించారు. యోగా డే అనంతరం కూడా ఏపీలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సూచించారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగాడే కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు

# పాక్ పరిస్థితే ఎపికి దాపురిస్తోంది

**(మొదటి పేజి తరువాయి)**

ఏడాదిగా ప్రభుత్వం హనిమూన్ చేసింది.. ఇచ్చిన ఒక మాట కూడ నిలబెట్టు-కోలేదు.. సూపర్ సిక్స్ ఏం అయ్యిందని నిలదీశారు.. అయితే, ప్రతి పక్షంగా ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తెస్తాం అన్నారు.. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించకపోవడానికి మీరు ఎవరు? 40 శాతం ప్రజలు మాకు ఓటు వేశారన్నారు.. మరోవైపు.. ఎక్కడ చూసిన అవినీతి కనిపిస్తుంది.. రైతుల సమస్యల పట్ల వైసీపీ క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తుంది.. జగన్ కూడా రైతులు దగ్గరకు వస్తారు.. ఆక్వా ,పొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు. జూన్‌లోపు మండల స్థాయి, జులై లోపు మండల స్థాయి కమిటీలు ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నాం.. జూన్ 1 నుంచి 50 రోజులు లోపు ఐదు జిల్లా పార్టీ సమావేశాలు ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నాం అన్నారు బొత్స.. ఇక, సీజ్ ద షిప్ అన్నారు.. అదంతా ఆమ్యామ్యా అయిపోయిందా? అని సె-టైర్లు వేశారు.. ఒక్క గింజ కూడా బయటకు వెళ్లదు అన్నారు.. మరి ఏమైంది అని ప్రశ్నించారు. ఇక, ఎకరం 99 పైసలు ఇవ్వడం దేశంలో ఎక్కడైనా ఉందా..?పోలీసులతో ప్రభుత్వాలు నడుపుతానంటే కలకలం జరగదు.. మీరు ఏ విచారణ అయిన చేసుకోండి.. నీతి నిజాయితీగా చేసుకోండి అని సూచించారు.. ధాన్యం కొనుగోలు విషయంలో సివిల్ స్లపై మంత్రి చెప్తున్న మాటలు బూటకం అన్నారు.. జిల్లా నుంచి గెలిచి డిప్యూటీ- సీఎం అవ్వడం పవన్ కల్యాణ్ అదృష్టంగా పేర్కొన్న ఆయన.. పవన్ కల్యాణ్ రైతులు దగ్గరకి రాకపోవడం రైతులు దురదృష్టకరం అన్నారు.. మీ తాబేదారులు కి బకాయిలు ఇచ్చుకో మాకు అభ్యంతరం లేదు.. కేంద్రంలో మీ ప్రభుత్వమే ఉంది కదా.. చిత్త శుద్ధి లేదా? అని నిలదీశారు.. సో కాల్డ్ కేంద్ర మంత్రి ఉద్దానం కి ఏమి చేశాడు? అని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు అన్నారు.. ఏం అయ్యింది.. ఉద్యోగులు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు అని వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణ..

# సోలార్ విద్యుత్‌దే భవిష్యత్

**(మొదటి పేజి తరువాయి)**

త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్..సోలార్ ప్రాజెక్టుకు నారా లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ.22వేల కోట్లతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఎపిలో పలు సంస్థలు పెట్టుబడి పెట్టడానికి సిఎం చంద్రబాబు బ్రాండే కారణమని మంత్రి లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. రెన్యూ సంస్థ చైర్మన్, సీఈఓ సుమంత్ సిన్హా, తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ .... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. వివిధ సంస్థలు పెట్టుబడి పెట్టడానికి సిఎం చంద్రబాబు బ్రాండే కారణమని చెప్పారు. రాయలసీమలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటుతో 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా ... దేశ అవసరాలకు కూడా ఉపయోగ పడనుందని తెలిపారు. ఇలాంటి




ప్రాజెక్టులతో విద్యుత్ ఛార్జీలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని లోకేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం రోడ్లపై గుంతలను కూడా పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేకపోయారని అన్నారు. ప్రస్తుతం టాటా ఎనర్జీ, టీసీఎస్ సహా అనేక సంస్థలు పెట్టు-బడులు పెడుతున్నాయని లోకేష్ వివరించారు. డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులను వచ్చే నెలలో భర్తీ చేస్తామని లోకేష్ వివరించారు.వైసీపీ హయాంలో రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా రాలేదు. ఈ సోలార్ ప్రాజెక్ట్ ద్వారా విద్యుత్ చార్జీలు తగ్గుతాయి. మన ఆంధ్ర రాష్ట్రం నుంచి భారతదేశానికి మొత్తం మనమే విద్యుత్ సరఫరా చేస్తాం. గడచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రంలో ఒక్క రోడ్డు వేయలేదు, రోడ్డుపై ఉన్న గుంతలను కూడా పూడ్చలేదు. రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ మాత్రమే కాదు.. ఉద్యమం. భారత క్లీన్ ఎనర్జీ విప్లవానికి శంకుస్థాపన చేశాం. ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీకి అనుగుణంగా ఎ÷-జాజెక్ట్ రూపకల్పన చేశాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే మా నినాదం. అనంతపురానికి కియా మోటార్ల పరిశ్రమ తెచ్చాం. మేక్ ఇన్ ఇండియా ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టు-బడులు తీసుకొస్తాం. వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల కాలంలో సర్వనాశనం చేశారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ విక్టరీ సాధించిన తర్వాత రాష్ట్రం పురోగతి సాధించిందని అన్నారు. రాయలసీమ ప్రకాశం జిల్లాలో సోలార్ గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దుతాం. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీని కూడా రాయలసీమకు తీసుకొస్తాం. ఎన్డీఏ కూటమి 11 నెలలోనే సంక్షేమ పథకాలతో పాటు- అభివృద్ధిలో ముందుకు వెళుతున్నాం. ప్రజలు ఆశీస్సులు ఉంటే రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పునర్విభజన చేసిన తర్వాత రాజధాని ఎక్కడో తెలియదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని అమరావతిగా తీర్చిదిద్దుతున్నారు. 2019 నుంచి 24 వరకు వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేశారని మంత్రి నారా లోకేశ్ చెప్పుకొచ్చారు.

# రక్షణ బలగాలకు సంఘీభావం

అమరావతి,**మే 16(రిపబ్లిక్ న్యూస్)**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ట షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# ట్రైలర్ మాత్రమే

**(మొదటి పేజి తరువాయి)**

శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్‌నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. ' ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు.గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

# ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్

హైదరాబాద్,**మే 16(రిపబ్లిక్ న్యూస్)** వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్‌ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు-అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు.

# చర్చలకు సిద్ధం

**(మొదటి పేజి తరువాయి)**

కాగా, జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు తమ అంతర్భాగమని, అవి ఎప్పటికీ విడదీయరానివని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

మే 6, 7 తేదీల్లో పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటనకు ప్రతీకారంగా భారత సాయుధ దళాలు 'ఆపరేషన్ సిందూర్' చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులు చేసి, వంద మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. దీనికి ప్రతిగా మే 8, 9, 10 తేదీల్లో పాకిస్థాన్ పలు భారత సైనిక స్థావరాలపై దాడులకు విఫలయత్నం చేసింది. భారత దళాలు తీవ్రంగా ప్రతిస్పందించి, పాకిస్థాన్‌లోని రఫీకి, మురిద్, చక్లాలా, రహీమ్ యార్ ఖాన్, సుక్కూర్, చునియాన్ వంటి పలు సైనిక స్థావరాలపై ఎదురుదాడులు చేశాయి. ఈ ఉద్రిక్తతల అనంతరం మే 10న ఇరు దేశాల మధ్య ఘర్షణలను ముగించడానికి ఒక అవగాహన కుదిరింది. ఈ పరిణామాల తర్వాత షెహబాజ్ షరీఫ్ సైనిక స్థావరాలను సందర్శిస్తున్నారు. బుధవారం కూడా ఆయన సియాల్‌కోట్‌లోని పస్రూర్ కంటోన్మెంట్‌ను సందర్శించి సైనికులతో మాట్లాడారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ -1700 మంది పోలీసులతో భారీ బందోబస్తు.

### పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. బందోబస్తుకు విచ్చేసిన పోలీసులకు దిశా నిర్దేశం చేసిన ... జిల్లా ఎస్పీ.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ 16)**
2025 మే 17 న ( శనివారం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నంద్యాల చెక్ పోస్టు సమీపంలోని కేంద్రీయ విద్యాలయం కు ఎదురుగా ఉన్న మెగా సిరి ఫంక్షన్ హాల్ లో పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...కర్నూలు పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటించే రూట్ %డ% రూఫ్ – టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభ ప్రాంగణం , తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే మఫ్టీ పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగీలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసు అధికారులు , పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలాంటి సంఘటనలు




జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. చేయకూడనవి, చేయవలసిన వాటికి గురించి తెలిపారు. అడిషనల్ ఎస్పీలు 4 గురు, 11 మంది డిఎస్పీలు, 53 మంది సిఐలు, 101 మంది ఎస్సైలు , 383 మంది ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుళ్ళు , 680 మంది కానిస్టేబుళ్ళు , 51 మంది మహిళా పోలీసులు, 416 మంది హెూంగార్డులు, 5 సెక్షన్ల ఏ ఆర్ సిబ్బంది, 6 స్పెషల్ పార్టీ బృందాలను బందోబస్తు విధులకు కేటాయించారు.కర్నూలు జిల్లా ఎస్పీ తో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ కర్నూలు రేంజ్ పరిధిలోని అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు,ఎస్సైలు , పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్న కుమార్తె వివాహా వేడుకలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**కర్నూల్ ప్రతినిధి 16 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు నగరంలో ని జీ.ఆర్.సి ఫంక్షన్ హాల్ లో జరిగిన కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్న కుమార్తె వివాహా వేడుకల్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం కళ్యాణదుర్గం ఎం.ఎల్.ఏ సురేంద్ర బాబు కుమార్తె వివాహా వేడుకల్లో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎం.పి నాగరాజు తో కలిసి అనంతపురం బయలుదేరి వెళ్లారు.. అంతకుముందు ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ వద్ద రామ్మోహన్ నాయుడును ఎం.పి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరికో ప్రాణదానం

## మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





**కర్నూలు, ప్రతినిధి మే 16 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరంలో ఏర్పాటుచేసిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎందరుకో ప్రాణాపాయం నుంచి కోలుకున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. టీజీ వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రూపు రాజకీయాల వల్ల అభివృద్ధి బాగా కొంటుపడేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినప్పటికీ కొంతమంది రాజకీయ నాయకులు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేవడం వల్ల పనులు సక్రమంగా జరిగేవి కావన్నారు. ఎంతోమంది రోగులకు ఉపయోగపడే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కొరకు స్థల సేకరణకు ఎంతగానో అడ్డుకున్నారని, ఈరోజు అదే బెడ్ బ్యాంకు వల్ల సంవత్సరానికి పదివేల యూనిట్ల ఇవ్వగలుగుతున్నామని అన్నారు. దీని ద్వారా ఎంతోమంది రోగుల ప్రాణాపాయం తప్పుతుందన్నారు. అలాగే పంచలింగాల వద్ద రైల్వే ప్రాజెక్టును అప్పటి కేంద్ర రైల్వే సహాయ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి సహకారంతో తీసుకురావడం జరిగిందని దానిని కూడా అడ్డుకునేందుకు ప్రయత్నించారని అన్నారు. అది ఇప్పుడు త్వరలోనే ప్రారంభం కానుందని టీజీ తెలిపారు. చిరంజీవి బ్లడ్ బ్యాంకు పెట్టిన తర్వాత ప్రతి ఒక్కరిలో రక్తదానం పై మంచి అవగాహన కలిగిందన్నారు. అప్పటికంటే ముందే కర్నూల్ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత కర్నూలు రెడ్ క్రాస్ సొసైటీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, కేజీ గోవింద్ రెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, శ్రీనివాస్, ఎస్కె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పాటుపడాలి

## - కైలాష్ నాయక్.



**కర్నూలు ప్రతినిధి మే 16(రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం ఏర్పాటు కు పాటుపడిన గిరిజనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులు కేటాయించాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కైలాష్ నాయక్ కోరారు. గిరిజనుల సమస్యలపై కర్నూలు లోని డ్రైవర్స్ అసోసియేషన్ కార్యాలయంలో గిరిజన బంజారా ముఖ్యనాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కైలాష్ నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం రోజులు గడిచిన గిరిజనులకు ఒక్క రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి కూడ ఇవ్వలేదని వెంటనే పదవులు ఇవ్వాలని కోరారు. రాయలసీమ ప్రాంతంలో బంజారా కులస్థులు అధిక సంఖ్యలో ఉండి దాదాపు 40 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేశారని తెలిపారు. బీసీ, ఎస్సీ కార్పోరేషన్లకు సబ్సిడీ రుణాలు ఇచ్చారని అధిక సంఖ్యలో ఉన్న గిరిజన, లంబాడి, బంజారాల అభివృద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలు ఇంతవరకు చేపట్టలేదన్నారు.గిరిజనులపై దాడులను అరికట్టాలని కైలాష్ నాయక్ తెలిపారు. గత ప్రభుత్వం లో గిరిజనుల నుంచి లాక్కున్న భూములను తిరిగి ఇప్పించాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఫింక్షన్లు ఇవ్వాలన్నారు. రాయలసీమ యూనివర్సిటీ లో ఓ గిరిజన అధికారిపై ప్రజాసంఘాల నాయకులు ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. బంజారాలు మాట్లాడే బాషను 8వ షెడ్యూల్ లో చేర్చాలని దీనికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాలని కోరారు. ఎస్టీ జాబితాలోకి ఇతర కులస్థులైన వాల్మీకులను చేర్చకూడదన్నారు. తమ సమస్యలు పరిష్కారం కాకుంటే భవిష్యత్తులో ఉద్యమం చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో నాగరాజు నాయక్, నేణవత్ రాము నాయక్, షెడ్యూల్ ట్రైబ్స్ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు కాలు నాయక్ బాలు నాయక్, రాజు నాయక్, వెంకటేష్ నాయక్, శీను నాయక్, శంకర్ నాయక్, ఎస్టీ ఉద్యోగ సంఘం మద్దిలేటి విద్యార్థి సంఘం సీమ కృష్ణ రాథోడ్ జయరాం నారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతంతో కర్నూల్లో తిరంగా యాత్ర





**కర్నూలు, ప్రతినిధి మే 16(రిపబ్లిక్ న్యూస్):** పాకిస్తాన్ ఉగ్రమూకల పై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో ఎన్డీఏ పక్షాలు చేపట్టిన తిరంగా యాత్ర లో భాగంగా శుక్రవారం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమైన యాత్రకు పరిశ్రమల శాఖ మాత్యులు,, శ్రీ టి.జి.భరత్ పాల్గొని ప్రారంభించారు. తిరంగా యాత్రకు కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి , మాజీ రాజ్యసభ సభ్యులు టి. జి. వెంకటేష్, మాజీ మంత్రివర్యులు కే. ఇ. ప్రభాకర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆదోని నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి, బి.జే.పి జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్ లతో పాటు కూటమి పార్టీల నాయకులు, కర్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ కి , వీరోచితంగా పోరాడి విజయం సాధించిన భారత త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా ఆత్మీయమైన సంఘీభావం తెలియజేస్తూ జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీసు వరకుతిరంగా ర్యాలీ ని నిర్వహించడమైనది.కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు వై.నాగేశ్వరరావు యాదవ్, కె.వి.సుబ్బా రెడ్డి, నంద్యాల నాగేంద్ర, పద్మలతా రెడ్డి, పేరపోగు రాజు, నంది మధు, జేంస్, రామాంజనేయులు, పౌల్ రాజ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి కావాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ప్రతినిధి మే 16(రిపబ్లిక్ న్యూస్)**
ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఈ నెల 17 వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ప్రజా వేదిక, సి క్యాంప్ రైతు బజార్, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పార్క్ భూమి పూజ కార్యక్రమాలకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏపీ సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు..ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజా వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కి సంబంధించి ప్రజల నుండి అర్జీలు తీసుకునేందుకు గాను కౌంటర్ ఏర్పాటు చేయడంతో పాటు బ్యానర్ కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా, డిఆర్డిఎ పిడి లను ఆదేశించారు.. స్టేజ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లు, కాన్వాయ్, విఐపి పార్కింగ్



ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర పార్క్ ఏర్పాట్లను పరిశీలిస్తూ పరిసర ప్రాంతాల్లో కిందకి ఉన్న కరెంట్ తీగలను 20 అడుగుల పైకి లేపాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.. అనంతరం సి క్యాంప్ రైతు బజార్ లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ షాప్ లు అన్ని మునుపటిలాగే తెరిచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..








# నేడు కర్నూలు పర్యటనకు సిఎం చంద్రబాబు

**కర్నూలు,మే 16(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు కార్యక్రమాలతో బిజీగా గడుపుతున్నారు.. ఓవైపు సమీక్షలు, సమావేశాలు, ర్యాలీలు.. మధ్యలో జిల్లాల పర్యటనలకు వెళ్తున్నారు.. చంద్రబాబు శనివారం కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 11.25కి కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకుంటారు సీఎం చంద్రబాబు.. ఇక, సీఎం కర్నూలు సీ క్యాంపు రైతు బజార్‌ను పరిశీలించి స్థానికులతో ముఖాముఖి మాట్లాడతారు. కేంద్రీయ విద్యాలయ వద్ద స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర పార్క్‌కి శంకుస్థాపన చేస్తారు. కేంద్రీయ విద్యాలయ వద్ద ప్రజావేదికలో పాల్గొని స్థానికులతో ముచ్చటిస్తారు. మరోవైపు, టీ–డీపీ కార్యకర్తల సమావేశంలోనూ పాల్గొననున్న సీఎం చంద్రబాబు.. ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేసిన వారికి అభినందనలు తెలపడంతో పాటు–.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా దిశానిర్దేశర చేయనున్నారు.. ఇక, సీఎం చంద్రబాబు పర్యటనకు అధికారులు ఏర్పాట్లు– పూర్తి చేశారు..



# ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవు

## - ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను హెచ్చరించిన డీఈఓ.



**కర్నూలు ప్రతినిధి మే 16(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని ఇక ఉపేక్షించేది లేదని జిల్లా విద్యాశాఖాధికారి యస్. శ్యామ్యూల్ పాల్ హెచ్చరించారు. ప్రధానంగా విద్యార్థి సంఘాలు మరియు తల్లిదండ్రుల నుండిజిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను అడ్మిషన్ల కొరకు క్యాంపెయినింగ్ చేయించడం వంటి ఫిర్యాదులు అందుతున్నాయని ఈ విషయమై ఇకమీదట ఏ ఫిర్యాదు అందిన తక్షణమే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ప్రకటన సైతం విడుదల చేశారు. ప్రైవేటు ఉపాధ్యాయులు నేరుగా ఫిర్యాదు చేస్తే వారి ఉద్యోగభద్రత ఉండదనే ఉద్దేశ్యంతో ఆయా సంఘాలతో కార్యాలయానికి ఫిర్యాదులు పంపుతున్నారని అంతే కాకుండా పాఠశాలలు తమ ప్రచారం నిమిత్తం ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వంటి విషయాలను సీరియస్ గా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవిలో పాఠశాలలు నిర్వహించినా అడ్మిషన్ల కొరకు ఉపాధ్యాయులను ఇంటింటికి పంపి ప్రచారం చేయించినా పాఠశాలలు ప్రచారం నిమిత్తం ఫ్లెక్సీలు అడ్వర్టైజ్మెంట్లు చేసినా పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సిలబస్ మాత్రమే అమలు చేయాలని, ఇష్టానుసారంగా పోటీ తత్వం పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తే ఆయా పాఠశాలలపై ఉక్కుపాదం మోపి అనుమతులు రద్దు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా 22% ప్రైవేట్ పాఠశాలలు ఆన్లైన్లో మార్పులను నమోదు చేయలేదని అలాగే ఫారం -1 అప్లోడ్ చేయలేదని 17.05.2025 సాయంత్రం 5.00 గంటలలోపు మార్పు నమోదు చేయడం అలాగే ఫార్మ్ -1 అప్లోడ్ చేయడం పూర్తవ్వాలని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలకు మండల విద్యాధికారులు, డివిజనల్ ఉప విద్యాధికారులు సందర్శన లేదా తనిఖీ నిమిత్తం వచ్చినప్పుడు అడిగిన సమాచారాన్ని వెంటనే అందించాలని, సదరు విషయాలపై అన్ని యాజమాన్యాలు దృష్టి సారించి ప్రభుత్వ నిబంధనలను పాటించి నిబంధనలకు అనుగుణంగా పై ఆదేశాలను అమలు పరచాలని నిర్లక్ష్యం వహించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
శనివారం 17 మే 2025

# కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తి

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 16, ( రిపబ్లిక్ న్యూస్)**



బొత్స. కాకినాడ : కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వైసీపీ పక్ష శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఉభయగోదావరి జిల్లాల వైసీపీ పార్టీ సమన్వయ సమీక్షా సమావేశం శుక్రవారం కాకినాడలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలను గత వైసీపీ ప్రభుత్వం పాలనా సౌలభ్యం కోసం 5జిల్లాలుగా విభజించడం జరిగిందన్నారు. 5జిల్లాల పార్టీ బాధ్యులు, ముఖ్యులతో సమావేశం జరిగిందన్నారు.గ్రామ, మండల,డివిజన్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటామని, జూన్ 1నుండి 10వరకూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.రాబోయే 50రోజుల్లో పార్టీ సంస్థాగత సమావేశాలు జరపాలని,గత ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ప్రజా సమస్యలపై నిరసనలు, వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. స్థానిక నాయకత్వాల ఆధ్వర్యంలో రైతాంగానికి అండగా నిరసనలు చేపడతామని అన్నారు. ఆక్వా రంగ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడు జగన్ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారన్నారు. రైతాంగానికి అండగా ఉంటామని అన్నారు.ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం పూర్తవుతున్నా హామీలు అమలు చేయడం లేదన్నారు. ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.బియ్యం అక్రమ రవాణా అడ్డుకోలేక పోయారన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పనులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు.ప్రజలు 40శాతం ఓట్లు వైసీపీ కి వేశారని, ప్రజలే వైసీపీకి ప్రతిపక్ష హెూదా ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి,ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ,జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, మాజీమంత్రి తోట నరసింహం,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ ఎంపీ వంగా గీత, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీమంత్రి పినిపే విశ్వరూప్, మాజీమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జ్యోతుల చంటిబాబు, ఎమ్మెల్సీ అనంతబాబు,దాడిశెట్టి రాజా, మార్గాని భరత్, పొన్నాడ సతీష్, కురసాల కన్నబాబు, చింతా అనూరాధ, రౌతు సూర్యప్రకాశ రావు, పండుల రవీంద్ర బాబు,జక్కంపూడి రాజా, ముదునూరి ప్రసాదరాజు, మేడపాటి షర్మిల, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ వంక రవీంద్ర, గాదం శ్రీదేవి, పిల్లి సూర్యప్రకాష్, కారుమూరి నాగేశ్వరరావు, సుంకర శివప్రసన్న, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలకు నిరసనగా అర్ధనగ్న ప్రదర్శన

## మట్టి మాఫియాను అడ్డుకున్న తీరతామంటూ హెచ్చరించిన ఎఫ్.కె.పాలెం రైతులు

**కాకినాడ జిల్లా ప్రతినిధిమే, 16 (రిపబ్లిక్ న్యూస్)**



పిఠాపురం మండలం ఎఫ్.కె.పాలెం గ్రామంలో గల పాపిడి దొడ్డి చెరువులో కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు అక్రమంగా మట్టిని తరలించకపోయేందుకు ఇప్పటికే సిద్ధపడ్డారని, యంత్రాలను అడ్డుకొని అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయించామని స్థానిక రైతులు తెలిపారు. అయినా బట్టి వ్యాపారులు తమ ప్రయత్నాలను నిలుపుదల చేయకపోవడంతో శుక్రవారం పాపిడిదొడ్డి చెరువు వద్ద రైతులు వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. అర్ధనగ్న ప్రదర్శన ద్వారా తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు జవ్వాది కృష్ణ మాధవరావు, ముమ్మిడి వెంకన్న బాబు, మలిరెడ్డి పల్లపురాజు, రెడ్డి సత్యనారాయణ, జీను స్వామి, ఎఫ్.కె. పాలెం కందరాడ గ్రామాల సర్పంచులు ముమ్మిడి శేఖర్, సైతన ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ తమ వ్యాపార స్వలాభాల కోసం కొందరు ఇటుకుల బట్టి వ్యాపారులు గ్రామంలోని చెరువులో ఉన్న మట్టిని అక్రమంగా తరలించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఒక రైతు పేరుతో అనుమతి తీసుకుని పెద్ద ఎత్తున మట్టిని తరలించేందుకు రెడీ అయ్యారన్నారు. గ్రామానికి చెందిన సుమారు 300 మంది రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చెరువు పెద్ద పెద్ద గోతులతో ఉండగా సాగునీరు సక్రమంగా అందడం లేదన్నారు. మళ్ళీ గనుక చెరువులో మట్టి తవ్వకాలు జరిగితే ఏటా రైతులు భారీగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు తమ సమస్యను గుర్తించి చెరువులో మట్టి తవ్వకాలను తక్షణమే నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. ఒక మహిళా రైతు పేరుతో అనుమతి తీసుకుని ఆ రైతుకు సంబంధం లేకుండా మట్టి మాఫియా వారు తమ బట్టీలకు మట్టిని తరలించుకొనేందుకు అధికారులను సైతం తమ వైపునకు తిప్పుకున్నారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. రైతుల సమస్యలను కాదని మట్టిని గనుక తరలిస్తే యంత్రాలను అడ్డుకుని తీరతామని ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి చక్రరావు, వెన్నా అర్జునరావు, కర్రిపోతుల నల్లయ్య, కృష్ణ, మత్య దొంగబ్బాయి, మత్య చిన్నోడు, సామిదాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19 నుండి ఏపీ ఎప్సెట్ - 2025 ప్రవేశ పరీక్షలు

**-ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఛాన్స్**

**-విద్యార్థులు, తల్లిదండ్రులు ఒత్తిడికి గురికావద్దని వినతి -9వ సారి జెఎన్టియుకే నిర్వహణ**

**కాకినాడ, మే 16 (రిపబ్లిక్ న్యూస్)**



ఈనెల 19 నుంచి 27వ తేదీ వరకు ఏపీ ఎప్సెట్ - 2025 ప్రవేశ పరీక్షలను జేఎన్టీయూ కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మా వంటి కళాశాలలో ప్రవేశం నిమిత్తం ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు. శుక్రవారం దీనికి సంబంధించి వివరాలను కాకినాడ జేఎన్టీయూలోని వైస్ ఛాన్సలర్ చాంబర్లో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి వివరాలను వెల్లడించారు. ముందుగా ఏపీ ఎప్సెట్ - 2025 కన్వీనర్ వివి సుబ్బారావు వివరాలను వెల్లడించారు. ఈ నెల 19, 20 తేదీల్లో వ్యవసాయ ఫార్మా విద్యార్థులకు, 21 నుంచి 27 వరకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ పరీక్షలను ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటలు ఐదు గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 145 కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో రెండు సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 3 లక్షల 62 వేల 418 మందికి పైగా నమోదయ్యారని వారిలో ఇంజనీరింగ్కు 2లక్షల 80 వేల 578 మంది, వ్యవసాయ, ఫార్మసీ రంగాలకు 81 వేల 814 మందితో పాటు రెండు పరీక్షలు హాజరయ్యేవారు 912 మంది నమోదు చేసుకున్నారన్నారు. ఈ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను ఈ నెల 12వ తేదీ నుంచి డౌన్లోడ్ అవకాశం కల్పించామని అలాగే హాల్ టికెట్లు వెనుక చిరునామాతో కూడిన క్యూఆర్ కోడ్ని ఏర్పాటు చేశామన్నారు. హాల్ టికెట్లు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీటీవీ పర్యవేక్షణ ఉంటుందని హాజరయ్యే అభ్యర్థి పెన్ను మినహా లోనికి ఏమీ తీసుకురావద్దని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి గంటన్నర ముందుగా లోనికి పంపుతామని, నిమిషం దాటినా లోనికి అనుమతించేది లేదంటూ సుబ్బారావు చెప్పారు. ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన అధికారులతో పరీక్షలు ఏర్పాట్లపై తగు చర్యలను సూచించామని దీనికి తగు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తొమ్మిదో సారి జేఎన్టీయూకే ఈ పరీక్షలను నిర్వహిస్తుందని సుబ్బారావు చెప్పారు. ఈనెల 21వ తేదీన వ్యవసాయ ఫార్మసీలు సంబంధించి, 28న ఇంజనీరింగ్ పరీక్ష సంబంధించి ప్రాథమిక లికీలిని విడుదల చేస్తామన్నారు. నకిలీ వెబ్సైట్లకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కన్వీనర్ సుబ్బారావు సూచించారు. జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ సిఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రులు ఒత్తిడి పెంచవద్దని పరీక్ష హాజరైన వారందరికీ వారి ప్రతిభను బట్టి ఆయా కళాశాలలో సీట్లు లభిస్తాయన్నారు. ఆందోళన చెందకుండా పరీక్ష రోజు ముందు రోజు రాత్రి ప్రశాంతంగా నిద్ర పోవాలన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న సీట్ల సంఖ్య పెరిగిందని అందువల్ల విద్యార్థులందరికీ సీట్ల అందరికీ వస్తాయని వీసీ అన్నారు. జూన్ నెల నుండి జెఎన్టియు ఆధ్వర్యంలో ఓరియంటల్ కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నామని తద్వారా ఇంటర్ తర్వాత విద్యార్థులు ఏ కోర్సులు తీసుకోవాలో అవగాహన చేసేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు వీసీ ప్రసాద్ చెప్పారు. ఈ సమావేశంలో రెక్టార్ కెవి రమణ, ఓఎస్డి బి కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాతిదూలం లాగుడు పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదర్శన

**అవుకు, మే 16 రిపబ్లిక్ న్యూస్**





అవుకు గ్రామం లో రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ భూలక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామి సీనియర్ వృషభ రాజముల బల ప్రదర్శన" పోటీలు శుక్రవారం రోజున ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం లో టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకట రమణ నాయక్, టీడీపీ మండల అధ్యక్షులు ఉగ్రాసేనా రెడ్డి, మద్దిలేటి గౌడ్, తిక్కన, తెలుగు వెంకటేషులు, తెలుగు కిట్టు, ఆకుల నాగి రెడ్డి తదితరులు పాల్గొని పోటీలను ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన వృషభ యజమానులకు బహుమతులు ప్రధానం చేశారు.

ఆవుకు మండలం అవుకు గ్రామం నంద్యాల జిల్లా లో సీనియర్స్ విభాగం విజేతలు.

1)మొదటి బహుమతి: 1,00,000 రూపాయలు దర్మవరం సుబ్బారెడ్డి డోన్ నంద్యాల జిల్లా 2531.05 అడుగులు

2)ద్వితీయ బహుమతి 80,000 రామంజినేయులు గార్లదిన్నె అనంతపురం జిల్లా2526.05 అడుగులు.

3)తృతీయ బహుమతి 60,000 కుందురు రాంభుపాల్ రెడ్డి గుంపరమనుదిన్నె నంద్యాలజిల్లా 2477.06 అడుగులు.

4)నాల్గవ బహుమతి 40,000 రమేష్ బాబు తాడిపత్రి%డు%ద్వార్షల గురివిరెడ్డి ప్రోదుటూరు కడప జిల్లా 2425.08 అడుగులు.

5)ఐదవ బహుమతి 20,000 రామసుబ్బారెడ్డి హుస్సేనాపురం నంద్యాల జిల్లా...2305.07 అడుగులు

6)ఆరవ బహుమతి 10,000 మార్థల చంద్ర ఓబుల్ రెడ్డి చౌటపల్లె కడప జిల్లా2000 అడుగులు.

ఏడవ బహుమతి రామంజినేయులు గార్లదిన్నె అనంతపురం జిల్లా 1602.03 అడుగులకు విజేతలుగా ప్రకటించడం జరిగింది

# కూటమి ప్రభుత్వంలో సిసి రోడ్లు యాగవంతం.





**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 16, (రిపబ్లిక్ న్యూస్)** కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం శ్రీరాంపురం గ్రామంలో. ఎం.జి ఎన్.ఆర్ ఎస్. రెండు లక్షల నిధులతో రెండు మీటర్ల వెడల్పు. 56 మీటర్లు పొడవతో. సిసి రోడ్డును నియమిస్తున్నట్లు ఇంజనీర్ అసిస్టెంట్. నూకరాజు వివరాలు వెల్లడించారు. సందర్భంగా గ్రామ ప్రజలు. గత కొన్ని సంవత్సరాలు నుండి దోమలతో గుంతలతో కు రుకుపోయిన రోడ్డుకి మీ ప్రభుత్వం అయంలో సీసీ రోడ్డు యాగవంతంగా. నియమిస్తున్నందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు

# రేపు జగ్గంపేటలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు

## ఏర్పాట్లు పర్యవేక్షించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా ప్రతినిధిమే 16, రిపబ్లిక్ న్యూస్**



కాకినాడ జిల్లా జగ్గంపేట మే 16: స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణమండపంలో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు మే 17 శనివారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. శుక్రవారం కాపు కళ్యాణ మండపంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. జగ్గంపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ సంస్థ గత ఎన్నికలు, పార్టీ పటిష్టత కోసం పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలియజేశారు. ఈనెల 22న జిల్లా మహానాడు, ఈనెల 27, 28 ,29 తేదీల్లో కడపలో టిడిపి మహానాడు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, టిడిపి మండల అధ్యక్షులు, సర్పంచులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 20 లీటర్ల నాటు సారాయి ను స్వాధీనం





**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 16, రిపబ్లిక్ న్యూస్:** ఈరోజు పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో జగ్గంపేట మండలం లోని జె.కొత్తూరు గ్రామం లో ను సారాయి తయారీ చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసి, అతని వద్ద నుంచి 20 లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకుని మరియు గోవిందపురం గ్రామం లో సారాయి తయారీ చేస్తున్న వ్యక్తి వద్ద నుంచి 40 లీటర్ల సారాయి ను స్వాధీన పరచకుని, 1000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, ఇద్దరిను పెద్దాపురం కోర్టు లో హాజరు పరచి రిమాండ్ కి తరలించడం జరిగిందని మరియు ఈ కేసులలో సారాయి తయారీకి బెల్లం సరఫరా చేసే జె.కొత్తూరు కి చెందిన బెల్ల వ్యాపారి పై కేసు నమోదు చేయడం జరిగిందని పెద్దాపురం ఎక్సైజ్ సీఐ కె.వి.వి దుర్గార్జున రావు తెలిపారు, ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై ప్రసాదరావు మరియు సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు

# పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఆర్థిక ఆదాయం

**- వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ విం జయలక్ష్మి**



**మహానంది, మే 16,( రిపబ్లిక్ న్యూస్):**

పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఆర్థికంగా ఆదాయం పొందవచ్చని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. కళాశాలలో చదువుతున్న మూడో సంవత్సరం విద్యార్థులకు పుట్టగొడుగుల పెంపకం, మహిళల ఆర్థిక సాధికారత అంశంపై శుక్రవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. వ్యవసాయ విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు పుట్టగొడుగుల పెంపకం పట్ల అవగాహన కల్పించడంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.



# ఉపాధ్యాయుల శిక్షణ షెడ్యూల్ ను వాయిదా వేయాలి

## - టి.వై.ఎం.ఎస్.ఈ.యు రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 16 ( రిపబ్లిక్ న్యూస్)**



శ్రీ సరస్వతీ నదీ పుష్కరాలు ఈ నెల-15 నుండి 26 వరకు 12 రోజులు జరుగనున్నాయి. ఈ పవిత్ర పుష్కరాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని పుణ్య స్నానమాచరించి సరస్వతీ పుష్కరాలలో పాల్గొనడం సనాతన ధర్మానికి గర్వకారణమని తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు వేల్పుల స్వామి యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల-20 నుండి 24 వరకు ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది,కానీ శ్రీ సరస్వతీ నదీ పుష్కరాల నేపథ్యంలో ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే శిక్షణను వాయిదా వేసి ఈనెల -27 నుండి నిర్వహించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సరస్వతీ నదీ పై జరిగే పుష్కరాలు కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గల ఏకైక పుష్కర ఘాట్ అని, కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణాలవల్ల ఉపాధ్యాయులంతా ఒకటి రెండు రోజుల్లో కాకుండా,ఈ నెల -26 వరకు ఎంతో భక్తి శ్రద్ధలతో పుష్కర పుణ్య స్నానాలు ఆచరించి తమ మొక్కులు తీర్చుకోవడం పై ప్రభుత్వ శిక్షణ షెడ్యూల్ తో ఉపాధ్యాయులకు తీవ్ర ఆటంక పరిస్థితులు ఏర్పడతాయని, సనాతన ధర్మం, హిందూ ఉపాధ్యాయుల అభిమతం మేరకు ఈనెల 20 నుండి 24 వరకు జరిగే ఉపాధ్యాయ శిక్షణ షెడ్యూల్ వాయిదా వేసి మే -27 నుండి నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ మేయిల్, ఎక్స్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి కి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతి పత్రాన్ని అందజేసినట్లు వేల్పుల స్వామి యాదవ్ వెల్లడించారు.



TELANGANA YADAVA MAHA SABHA EMPLOYEES UNION (TYMSEU) STATE COMMITTEE, H.O. KHAMMAM, REGD NO: 254/2015, tymseu2015@gmail.com

Mail & Twitte (cm@telangana.gov.in & @telanganaCMO) Urgent Request — తేది:16.05.2025

శ్రీయుత గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గారికి హృదయపూర్వక నమస్కారములతో...

ఆర్యా!

విషయము: శ్రీ సరస్వతీ నదీ పుష్కరాల సందర్భంగా ఈ నెల-20 నుండి -24 వరకు నిర్వహించనున్న ఉపాధ్యాయుల శిక్షణ ను వాయిదా వేసి ఈ నెల-27 నుండి నిర్వహించుట గూర్చి TYMSEU తెలంగాణ రాష్ట్ర శాఖ పక్షాన వినతి.

పై విషయం పురస్కరించుకుని తమరి తో మనవి చేయునది ఏమనగా పన్నెండు సంవత్సరాల కు ఒకసారి జరిగే శ్రీ సరస్వతీ నదీ పుష్కరాలు ఈ నెల-15 నుండి 16 వరకు 12 రోజులు జరుగనున్నాయి. అట్టి పవిత్ర పుష్కరాలలో తమరు పాల్గొని పుణ్య స్నానం ఆచరించి సరస్వతీ పుష్కరాలలో పాల్గొన్న తొలి ముఖ్యమంత్రి గా చరిత్ర కెక్కడం సనాతన ధర్మానికి గర్వకారణంగా మా సంఘం భావిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల-20 నుండి 25 వరకు ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని షెడ్యూల్ ఇచ్చారు. ఈ నెల 13 నుండి 17 వరకు మండలం, జిల్లా రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇస్తున్నారు. ఈ రిసోర్స్ పర్సనల్ లు 20 నుండి 24 వరకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. శ్రీ సరస్వతీ నదీ పుష్కరాల నేపథ్యంలో ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే శిక్షణను వాయిదా వేసి ఈనెల -27 నుండి నిర్వహించాలని మా సంఘం కోరుతుంది. ఎందుకనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సరస్వతీ నదీ పై జరిగే పుష్కరాలు కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గల ఏకైక పుష్కర ఘాట్ కలదు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల వలన అందరు ఒకటి రెండు రోజుల్లో కాకుండా ఈ నెల -26 వరకు భక్తి శ్రద్ధలతో పుష్కర పుణ్య స్నానాలు ఆచరించి తమ మొక్కులు తీర్చుకుంటారు. శిక్షణ షెడ్యూల్ తో పుష్కర పుణ్య స్నానాలు ఆచరించడంలో ఆటంకాలు ఏర్పడతాయని భావిస్తున్నారు. సనాతన ధర్మం, హిందువుల ఉపాధ్యాయుల అభిమతం మేరకు 20 నుండి 24 వరకు జరిగే ఉపాధ్యాయ శిక్షణ షెడ్యూల్ వాయిదా వేసి ఈ నెల-27 నుండి నిర్వహించాలని తద్వారా అందరి అభిమతాలను గౌరవించినట్లవుతుందని భావిస్తున్నారు. కావున హిందూ ఉపాధ్యాయుల కోరికను మన్నించి న్యాయం చేయాలని తెలంగాణ యాదవ మహాసభ (TYMSEU) ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ పక్షాన తమరిని సవినయంగా కోరుతూ వినతిపత్రం సమర్పించనైనది.

Copy To,
1), గౌరవ cs@telangana.gov.in, @TelanganaCS గారికి.
2), గౌరవ prlsecyedu@telangana.gov.in & tg.cdse@gmail.com, @TSEduDept గారికి,

కృతజ్ఞతలతో...

భవదీయ,
TYMSEU STATE COMMITTEE
రాష్ట్ర శాఖ అధ్యక్షులు:వేల్పుల స్వామియాదవ్, 9440236817

# షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలి

## అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయాలి -జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్

**వికారాబాద్ జిల్లా 16 మే (రిపబ్లిక్ న్యూస్)**



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నరాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రకటన విడుదల చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకానికి 16 లక్షల 25,441 తెలంగాణలో ఉన్న నిరుద్యోగులు నాలుగు కేటగిరీల్లో దరఖాస్తు చేసుకున్నారని,దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 6000 కోట్ల ను ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి కేటాయిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రకటించారని అన్నారు .మార్చి 17 నుండి ఏప్రిల్ 14 వరకు రాష్ట్రంలో నిరుద్యోగులు 50వేల రుణాల కొరకు క్యాటగిరి వన్ కింద 39,401, క్యాటగిరి 2లో ఒక్క లక్ష రుణాల కొరకు 93 వేల 23, మంది క్యాటగిరి 3 కింద రెండు లక్షల రుణాల వరకు రెండు లక్షల 49 వేల 434 మంది నిరుద్యోగులు క్యాటగిరి 4 లో నాలుగు లక్షల రుణాల 12 లక్షల 41 వేల 696 మంది దరఖాస్తుదారులు రుణాల కోసం అప్లై చేశారని వారందరికీ బ్యాంకులకు సంబంధం లేకుండా స్థానిక రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్క దరఖాస్తుదారునికి రుణాలు మంజూరు చేయాలని అన్నారు. ఇందులో ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. రుణాలు సెలక్షన్స్ ప్రాసెస్ లో బ్యాంకుల జోక్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు రుణాల మంజూరులో గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని కావున కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని అన్నారు.

# గొల్ల కురుమల సమస్యల పరిష్కరనికి కృషి చేస్తా

## గొర్రెల కాపరులకు శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రావు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 16 (రిపబ్లిక్ న్యూస్)**




పెద్దపల్లి జిల్లా లో శుక్రవారం నియోజకవర్గ స్థాయి గొర్రెల పెంపకం దారులకు శాస్త్రీయ పద్ధతిలో పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక అమర్చంద్ కళ్యాణ్ మండపంలో జాతీయ మాంస పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల గొర్రెల కాపరులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పశువర్ధక శాఖ ఐ కార్ డైరెక్టర్ బర్ బుద్దే తో కలిసి మాట్లాడుతూ... యాదవులు అంటే నమ్మకం అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. గొల్ల కురుమలు ఐక్యతగా ఉండి సంఘటితంగా ఉండాలన్నారు. యాదవుల ఉన్నతికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రస్థాయి పశువర్ధక శాఖ అధికారులు శాస్త్రవే త్తలు బసవరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి శంకర్ గొర్రెల కాపరులకు గొర్రెల పెంపకంలో ఆధునిక పద్ధతిలో పాటించవలసిన మెలుకోవలను వివరించారు. అనంతరం గొర్రెల కాపరులకు ఎమ్మెల్యే గొర్రెలకు మెడిసిన్ కిట్టు తో పాటు గొర్రెల కాప రులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్, సీఐ ప్రవీణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, పర్వతాలు యాదవ్ జంగ మహేందర్ యాదవ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు. దెగ అశోక్ దాడి చంద్రమౌళి బత్తిని లక్ష్మణ్ అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు. గొర్రెల కాపర్లు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ క్యాంటీన్ తమకు అప్పగించాలని కోరిన ఏపీ జి డి ఏ

## పూర్తి వివరాలు అందజేయాలని నిబంధనల మేరకు చర్యలు : మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ..

**కర్నూలు, ప్రతినిధి మే 16(రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు మెడికల్ కాలేజీ క్యాంటీన్ వ్యవహారంపై శుక్రవారం కాలేజి లోని కౌన్సిల్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో క్యాంటీన్ లీజు ఐదు సంవత్సరాలు దాటి చాలా కాలం అయిపోయిందని కావున క్యాంటీన్ ను తమకు అప్పగించాలని ఏపీజీడిఏ నాయకులు ప్రిన్సిపాల్ ని కోరడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ విభాగాల అధిపతులు మాట్లాడుతూ కాలేజీ క్యాంటీన్ అందరికీ అవసరమైనదని ఇప్పటికే ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఈ వివాదాన్ని త్వరగా ముగిస్తే మంచిదని కోరడం జరిగింది. ఈ విషయంపై ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్యాంటీన్ వ్యవహారం ఏపీజీ.డి.ఏ కు క్యాంటీన్ నిర్వాహకులకు మధ్య జరిగిన ఒప్పందం అని అవున ఆ ఒప్పంద పూర్తి వివరాల కాపీలు అందచేయాలని సమస్యల విషయం లో ఇప్పటికే కోర్టు పరిధికి వెళ్ళినందున పాత కొత్త సభ్యులందరూ వారే అందరూ కలిసి కూర్చుని మాట్లాడుకొని సమస్యపరిష్కరించకుంటే మంచిదని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ అన్నారు.. క్యాంటీన్ విషయంలో అందరు సభ్యులు కోరిన విధంగా క్యాంటీన్ త్వరగా ఓపెన్ చేసేందుకు స్టాఫ్ కౌన్సిల్ సభ్యుల కోరిక మేరకు అందుబాటులో ఉన్న అన్ని వివరాలతో గౌరవ జిల్లా కలెక్టర్ కి డీ.యం.ఈ కి నివేదిక సమర్పిస్తామని తదుపరి వారి ఆదేశాల మేరకు త్వరలో క్యాంటీన్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రస్తుత క్యాంటీన్ విషయంపై సమస్యలు ఉన్నందున అంతవరకు స్టాఫ్ కు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా మరేదైనా ప్రదేశంలో క్యాంటీన్ నిర్వహణకు అనుమతిస్తే బాగుంటుందని కొందరు సభ్యులు కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ విజయ ఆనంద్ బాబు, హెచ్ ఓ డిలు శ్రీమతి సుధా కుమారి, అమీరున్నిసా బేగం, ఏపీ జి డి ఏ ప్రెసిడెంట్ డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్, నాయకులు ధామమ్ శ్రీనివాసులు, డా.సొమ్మప్ప, డాక్టర్ రామ కృష్ణ నాయక్, రామ్ శివ నాయక్,రామ డాక్టర్ మాధవి శ్యామల తదితరులు పాల్గొనడం జరిగింది.

# గిర్దావర్ వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 16( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల గిర్ధావర్ తోడేటి అన్వేష్ - - ప్రతిభ ల వివాహ వేడుకలు శుక్రవారం రాజారాంపల్లిలోని ఎస్ ఆర్ గార్డెన్ లో జరగగా, వివాహానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక - జితేందర్ రెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీటీసీ ఎండి. బషీర్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, దేవి రవీందర్, భూసారపు అశోక్, సింగతి వెంకటస్వామి, బోరకుంట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

## - జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

## - డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 16( రిపబ్లిక్ న్యూస్)**




మద్యం సేవించి వాహనం నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు, జరిమానా, జైలు శిక్ష విధించబడుతుందని జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పేర్కొన్నారు. జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా, ఏపీలోని భీమవరం కు చెందిన దవాండ్ల శ్రీధర్ అతిగా మద్యం సేవించి పట్టుపడ్డాడు. దీంతో అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, నిందితునికి ఐదు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు గురికావడమే కాకుండా, ఇతరుల ప్రాణాలకు కూడా నష్టం వాటిల్లె ప్రమాదం ఉందని, అందుకే ట్రాఫిక్ రూల్స్ ప్రకారంగా వాహనాలు నడపాలని, లేనియెడల కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ వెల్లడించారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు




**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 16( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా మెట్ పల్లి లోని మైనార్టీ రెసిడెన్షియల్ హై స్కూల్, జూనియర్ కళాశాల లో మల్లాపూర్ మండలం లోని హుస్సేన్ నగర్ మజీద్ వద్ద శుక్రవారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ సయ్యద్ హైదర్ సమక్షంలో 15 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన, ప్రామాణికమైన విద్య అనుభవం, అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించ బడుతుందని, ప్రభుత్వ పాఠశాల విద్యా సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

# గణిత శాస్త్రంలో డాక్టరేట్ పొందిన ప్రొఫెసర్ గంగాధర్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 16( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం భీముని దుబ్బకు చెందిన గంగాధర్ కీ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ (జేఎన్టీయూ) గణిత శాస్త్రంలో డాక్టరేట్ ప్రకటించింది. డాక్టర్ కే. శరత్ బాబు, డాక్టర్ వి. శ్రీనివాస్ కుమార్ ల పర్యవేక్షణలో గణితంలో 'న్యూమరికల్ అనలాసిస్ ఆఫ్ హిట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఇన్ ఎంహెచ్డీ నానో ఫ్ల్యూరీడ్ ఫ్లోస్" అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి జేఎన్టీయూ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఇన్ మ్యాథమెటిక్స్ అవార్డును ఆయనకు అందజేశారు. గంగాధర్ హైదరాబాద్ లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన గంగాధర్ ను కుటుంబ సభ్యులు, స్నేహితులు, అధ్యాపకులు తదితరులు అభినందించారు..

# మహానందిలో భక్తుల సొమ్ము చోరీ

## - ఇటీవల తరచూ చోరీ ఘటనలు- కొరవడిన నిఘా అంటున్న స్థానికులు

**మహానంది, మే 16, (రిపబ్లిక్ న్యూస్):**

మహానందీశ్వర స్వామి దర్శనార్థం భక్తుల ముసుగులో వచ్చిన ముగ్గురు దొంగలు చేతివాటం ప్రదర్శించి భక్తుల సొమ్మును చోరీ చేసిన సంఘటన శుక్రవారం మహానందిలో చోటుచేసుకుంది. మహబూబ్ నగర్ కు చెందిన శంకర్ నాయక్, కుటుంబ సభ్యులు శ్రీ మహానందీశ్వర స్వామి దర్శనానికి వచ్చారు. దర్శనానికి ముందు వారు స్థానిక పురుషుల కోనేరులో స్నానం చేసేందుకు వెళుతూ వారి వస్త్రాలను కొనేటి గట్టుపై ఉంచి వెళ్లారు. అప్పటికే భక్తుల ముసుగులో వచ్చిన ముగ్గురు దొంగలు కోనేటి పరిసరాల్లో గమనిస్తూ శంకర్ నాయక్, కుటుంబ సభ్యుల వస్త్రాల్లోని ప్యాంట్ ను తీసుకెళ్లి అందులో ఉన్న రూ. 30 వేల నగదు తీసుకుని ప్యాంట్ ఆలయ ప్రాంగణంలో పడేసి వెళ్లారు. స్నానాల అనంతరం బయటికి వచ్చిన భక్తులు చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి లబోదిబోమంటూ స్థానిక హోంగార్డు దృష్టికి తీసుకెళ్లారు. హోంగార్డు సీసీ కెమెరాలు పరిశీలించి గుర్తించారు. ముగ్గురు వ్యక్తుల్లో యువకుడు చోరీకి పాల్పడినట్లు సీసీ కెమెరాలో స్పష్టంగా కనిపించింది. చోరీకి పాల్పడిన వారికోసం ఆలయ ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల వెతికినా ఫలితం కనిపించకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ఆలయం లోని కోనేరుల వద్ద ఇటీవల తరచూ చోరీలు జరుగుతుండటం భక్తులకు ఆందోళన కలిగిస్తుంది. సీసీ కెమెరాల పర్యవేక్షణ వద్ద సంబంధిత సిబ్బంది శ్రద్ధ చూపకపోవడంతోనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు స్పందించి సీసీ కెమెరాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అవినీతి నేతలకు చిప్పకూడు తప్పదు

## జగన్ సహా పెద్దిరెడ్డి, రోజాలు జైలు కెళ్లాల్సిందే -మంత్రి రాంప్రసాద్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**చిత్తూరు,మే 16(రిపబ్లిక్ న్యూస్)**
ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారంతా జైలుకు పోతారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రంలో ఉండే భూములు మొత్తం దోచుకున్నారని అన్నారు. త్వరలోనే వైఎస్ జగన్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే రోజా సహా అంతా జైలుకు వెళ్లవలసిన వారునని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తప్పులు చేసిన పంది కొక్కులన్నీ ఇప్పుడు బయటకు వస్తున్నాయని విమర్శించారు. పెద్దిరెడ్డి అడవిని ఆక్రమించుకొని గెస్ట్ హౌస్‌లు కట్టుకున్నారు, రోడ్లు వేసుకున్నారని మండిపడ్డారు. రోజా డైలాగులు సినిమాలో పనికి వస్తాయని, రాజకీయాల్లో కాదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి విమర్శించారు. చిత్తూరులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... 'త్వరలోనే వైఎస్ జగన్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్కే రోజా సహా అవినీతి చేసిన



అందరూ జైలుకు పోతారని అన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రంలో ఉండే భూములు మొత్తం దోచుకున్నారని, గత ప్రభుత్వ హయాంలో తప్పులు చేసిన పంది కొక్కులన్నీ ఇప్పుడు బయటకు వస్తున్నాయి. పెద్దిరెడ్డి అడవిని ఆక్రమించుకొని గెస్ట్ హౌస్‌లు కట్టు-కున్నారు, రోడ్లు వేసుకున్నారు అటవీ భూఆక్రమ జరిగింది కాబట్టి అందరి మీద కేసులు నమోదు చేశాం. తప్పు చేసిన వారికి వయసుతో సంబంధం ఏం ఉంది?. 60 ఏళ్లు దాటాయి కాబట్టి.. తప్పు చేసినా, అవినీతి చేసినా వదిలేయాలా?. తప్పులు చేశారు కాబట్టే 10 గంటలు, 15 గంటలు కాదు.. ఎన్ని గంటలైనా విచారిస్తారు' అని అన్నారు. 75 ఏళ్ల చంద్రబాబు నాయుడుపై ఒక దొంగ కేసు పెట్టి 50 రోజులు జైల్లో పెట్టింది వైసీపీనే కదా?. మేము ఏమీ రోడ్డు మీద పోయో వారిని ఎవరినీ విచారించలేదు. ఆర్కే రోజా డైలాగులు సినిమాలో పనికి వస్తాయి, రాజకీయాల్లో అస్సలు పనికిరావు. సినిమా డైలాగులు చెప్పి చెప్పి రోజా నలభై వేల ఓట్లతో ఓడిపోయింది. మీరు చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందే' అని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వైసీపీ నేతలపై వరుస కేసులు నమోదవుతున్న విషయం తెలిసిందే.

## 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదుల హతం

### ప్రకటించిన భారత బలగాలు

**శ్రీనగర్,మే 16(రిపబ్లిక్ న్యూస్)**జమ్మూ కశ్మీర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో మొత్తం ఆరుగురు ఉగ్రవాదులను ఇండియన్ ఆర్మీ మట్టుబెట్టింది. నిఘా వర్గాల సమాచారంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టామని, 48 గంటల్లో ఆరుగురు ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు- ఫోర్స్ మేజర్ జనరల్ ధనంజయ్ జోషి తెలిపారు. గత మార్చిలో
జరిగిన ఓ హత్యలో ఈ ఆరుగురు ఉగ్రవాదుల్లో ఒకరి ప్రమేయం ఉందని తెలిపారు. పుల్వామా పరిధి కేలార్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు- మే 12న ఇండియన్ ఆర్మీకి సమచారం అందింది. దీంతో వారిని మట్టుబెట్టేందుకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలో మొదటగా అనుమానిత ప్రాంతంలోని ప్రజలందరినీ ఖాళీ చేయించారు. మరుసటి రోజు ఉదయం ఉగ్రవాదుల కదలికలను గమనించిన సైనికులు కాల్పులు జరిపారు. అయితే ఇందుకు ప్రతిగా ఉగ్రవాదులు (ఃసససుసష) కూడా ఎదురు కాల్పులు చేశారు. అయినా ఇండియన్ ఆర్మీ మరింత దీటు-గా కాల్పులు చేసి, ముగ్గురు ఉగ్రవాదులనూ గుర్తించి మట్టుబెట్టారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికి ప్రతిగా పీఓకే, పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ ధ్వంసం చేసింది. అది జీర్ణించుకోలేని పాక్ తర్వాత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అయితే భారత్ ధాటిని తట్టు-కోలేని పాక్ వెనక్కి తగ్గటంతో కాల్పులు విరమణ ఒప్పందం కుదిరింది.

## వల్లభనేని వంశీపై మరో కేసు

**విజయవాడ,మే 16(రిపబ్లిక్ న్యూస్)**వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై మరో కేసు నమోదైంది. గన్నవరం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని వంశీపై కేసు నమోదైంది. మైనింగ్ ఏడీ గన్నవరం పోలీసు స్టేషన్‌లో వంశీపై పిర్యాదు చేశారు. అక్రమ తవ్వకాలపై నివేదికను ఆయన పోలీసులకు అందించారు. 2019-2024 సమయంలో వంశీ, ఆయన వర్గం అక్రమాలపై పాల్పడినట్టు- నివేదికలో పేర్కొన్నారు. 100 కోట్ల పైన అక్రమాలకు పాల్పడ్డారని వంశీపై మైనింగ్ ఏడీ ఫిర్యాదు చేశారు. మైనింగ్ ఏడీ ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. వంశీ సహా 8 మందిపై కేసు నమోదైంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ ఇప్పటికే విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈరోజు బెయిల్ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో తీర్పు రానుంది. ఈ కేసులో బెయిల్ వచ్చినా.. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో నూజివీడు మేజిస్ట్రేట్ కోర్టు రిమాండ్ విధిస్తే వంశీకి మరలా జైలు తప్పదు. ఇది చాలదన్నట్టు- నేడు మరో కేసు నమోదయింది. ప్రస్తుతం వంశీపై మూడు కేసులు ఉన్నాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి, నకిలీ ఇళ్ల పట్టాల కేసు, అక్రమ మైనింగ్ కేసులు ఆయనపై ఉన్నాయి.

## బిజెపి అన్ని విధాలుగా బలంగా ఉంది

### ఇండియా బ్లాక్ బలపడితేనే ఎదుర్కో గలం

### మాజీ మంత్రి చిదంబరం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,మే 16(రిపబ్లిక్ న్యూస్)** భారతీయ జనతాపార్టీ అన్ని విధాలుగా బలంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కొనియాడారు. అదే సమయంలో విపక్ష ఇండియా బ్లాక్ భవిష్యత్తుపై అనుమానం వ్యక్తంచేశారు. కూటమిలో అనిశ్చితి నెలకొన్న విషయం వాస్తవమేనని అంగీకరించారు. అయితే ఇండియా బ్లాక్ బలంగా ఉంటనే బిజెపికి చెక్ పెట్టడం



సాధ్యమని అన్నారు. ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చిదంబరం మాట్లాడుతూ.. ఇండియా బ్లాక్ చెక్కుచెదరకుండా ఉంటే చాలా సంతోషం. కానీ అది బలహీనంగా కనిపిస్తోంది. కానీ అది పుంజుకోవడానికి సమయం ఉంది. అదే భాజపా విషయానికొస్తే.. వ్యవస్థీకృతంగా బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ కూటమి బలంగా ఉండాల్సిందేనంటూ..అందులోని పార్టీలో మరింత పారదర్శకంగా నిలబడాల్సి ఉందన్నారు. నా అనుభవం, చరిత్ర చూస్తే.. ప్రతి విభాగంలోనూ పటిష్టంగా ఉన్న భాజపా లాంటి పార్టీ మరొకటి లేదు. ప్రతి వ్యవస్థను నియంత్రించగల, స్వాధీనం చేసుకోగల శక్తి కలిగిఉంది. అలాగే దానిని సవాలు చేయాలంటే.. విపక్ష కూటమి అన్ని విభాగాలను మెరుగుపరచుకోవాలి. ఈ పరిస్థితుల్లో 2029 ఎన్నికలు అత్యంత కీలకమని చిదంబరం అభిప్రాయపడ్డారు. దీనిపై భాజపా స్పందించింది. వరుస ఓటములు కాంగ్రెస్‌ను బాధించాయని ఆ పార్టీ నేత అమిత్ మాలవీయ ఎద్దేవా చేశారు. చిదంబరం అంచనా ప్రకారం.. విపక్ష కూటమిలో అనిశ్చితి ఉంది. భాజపా బలమైన పార్టీ. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదని రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితులకు కూడా తెలుసని మరో నేత ప్రదీప్ బండారీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ ఎప్పటికీ ఇక కోలుకోలేదన్నారు. అది నిఅబడడం అన్నది కల్ల అన్నారు.

-------------

## పాక్‌తో దూరంగా తాలిబన్ ప్రభుత్వం

### జైశంకర్‌తో విదేశాంగ మంత్రి చర్చలు -కలసివస్తున్న అంతర్జాతీయ పరిణామాలు

**న్యూఢిల్లీ,మే 16(రిపబ్లిక్ న్యూస్)**
భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. అయితే, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ సంచలన ఆరోపణలు చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్



భూభాగంలో పడినట్లు తప్పుడు ప్రచారం చేసింది. దీన్ని కాబూల్ ఖండించింది. తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని తాలిబన్ రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. అటు న్యూదిల్లీ కూడా పాక్ ప్రచారాన్ని తిప్పికొట్టింది. ఈక్రమంలో తాజాగా అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో.. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈవిషయాన్ని కేంద్రమంత్రి 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తాలిబన్ ప్రభుత్వంతో న్యూదిల్లీ మంత్రిత్వ స్థాయి చర్చలు జరపడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అఫ్గాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్‌తో మంచి సంభాషణ జరిగింది. పహల్గాం ఉగ్రదాడిని ఆయన ఖండించడం హర్షణీయం. భారత్-అఫ్గానిస్థాన్ మధ్య విభేదాలు సృష్టించేందుకు ఇటీవల అవాస్తవ, నిరాధార ప్రచారం జరిగింది. దాన్ని ఆయన తోసిపుచ్చడాన్ని స్వాగతిస్తున్నా. అఫ్గాన్ ప్రజలతో మా స్నేహబంధాన్ని కొనసాగిస్తాం. వారి అభివృద్ధికి నిరంతర మద్దతు అందిస్తాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశంపై మేం చర్చలు జరిపామని జైశంకర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ పాలన ఏర్పడిన సంగతి తెలిసిందే. ఆ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించనప్పటికీ దౌత్య సంబంధాలు మాత్రం కొనసాగిస్తోంది. ఈ ఏడాది జనవరిలో దుబాయ్ వేదికగా ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. మరోవైపు, అఫ్గాన్‌లో అల్‌ఖైదా, ఐసిస్, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ వంటి ఉగ్రముఠాల ఉనికిపై న్యూదిల్లీ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు జరపడం తాజా పరిస్థితుల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. పాక్ ఒంటరి అయ్యిందనడానికి ఇది కూడా కీలక పరిణామంగా చూడాలి

## ఆపరేషన్ సిందూర్‌తో పెరగనున్న రక్షణ బడ్జెట్

### మరో 50వేల కోట్లు కేటాయించున్న కేంద్రం -తాజా కేటాయింపులపై సన్నాహాలు?

**న్యూఢిల్లీ,మే 16(రిపబ్లిక్ న్యూస్)**
భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- సమాచారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్ లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో రక్షణశాఖకు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు- దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి. ఇండియన్ ఆర్మీ వరుస విజయాలు సాధించిన నేపథ్యంలో.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ శాఖకు మరో 50 వేల కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించాలని భావిస్తున్నట్లు- తెలుస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత భారత్ ఏ విధంగా స్పందిస్తుందా.. అని ప్రతీ భారత పౌరుడితో పాటు ప్రపంచం మొత్తం ఎంతో ఆత్రుతగా ఎదురు చూసింది. ఎవ్వరూ ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ



ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులపై దాడులు చేసింది. వంద మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో చనిపోయారు. తర్వాత రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధంలో కూడా భారత్ తన సత్తా ఏంటో చూపించింది. పాకిస్తాన్‌లోని ఏయిర్‌బేస్‌లు, ఆర్మీ పోస్టులను ధ్వంసం చేసింది. 2025.. 2026 సంవత్సరానికి గాను భారత ప్రభుత్వం రక్షణ శాఖకు 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి గానూ కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. వచ్చే బడ్జెట్.. అంటే 2026, 2027 సంవత్సరానికి గాను 6.81 లక్షల కోట్లకు మరో 50 వేల కోట్లు వచ్చి చేరే అవకాశం ఉంది. మొత్తంగా రక్షణ శాఖ బడ్జెట్ ఏకంగా 7 లక్షల కోట్లకు పైకే చేరుతుంది. ఇందుకు సంబంధించిన ఫైల్ వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందనుంది. ఏడు లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళ్లు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. చైనా, పాకిస్థాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్‌లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు.

---------------

## కుటుంబ బంధాలకు విలువేదీ?

**విజయవాడమే 16(రిపబ్లిక్ న్యూస్)**ఏ వ్యక్తికైనా బలం... బలగం... తన కుటుంబం. కుటుంబం అంటే పెద్ద బలగం అని, స్నేహితులు, బంధువుల సమూహం అని అర్థం. ఇటీవల వచ్చిన బలగం సినిమా... కుటుంబ ప్రాధాన్యతని, కుటుంబంలోని వ్యక్తులంతా కలిసివుంటే...అదే బలగం అని చెప్పింది. మనం ఎంతగా కుటుంబానికి కట్టుబడి ఉంటున్నామో ఆలోచించాలి. ఒకరోజు గడిచిపోయింది. ఎక్కడా బంధాలపై పెద్దగా భావనకానరావడం లేదు. కేవలం పండగల సందర్భంలో హడావిడి చేస్తున్నాం. దీనిని అధిగించేందుకు గ్రామాల్లో పునాఇ ఉండాలి. అప్పుడే మన సంసారాలు బాగుడతాయి. నా ఇంటి పేరు ప్రపంచం/ ప్రజలే నా కుటుంబం/ వెదజల్లుతా దిగ్దిగంతం/ అభ్యుదయ సుగంధం అప్పుడు నా జీవితమే ఒక ప్రబంధం' అంటారు సినారె. సంతోషం, బాధ, దుఃఖం, ప్రేమ, అనుబంధాలు, కలహాలు, ఆత్మీయతలు ఇవన్నీ ఒకేచోట కలిసుండేదే కుటుంబం. భిన్న రకాల మనస్తత్వాలు, అభిప్రాయాలున్న వ్యక్తులను ఒకేచోట అనుబంధంగా మర్చేస్తుంది కుటుంబం. మన భారతీయ కుటుంబం.. అంతులేని శక్తికి, బలానికి సూచికగా నిలుస్తోంది. పిల్లల ఆనందాన్ని



తమ సంతోషంగా భావించే తల్లిదండ్రులు, కన్నవారి కలలను సైతం నెరవేర్చాలనే తపన పిల్లలది. ఇలా ఎల్లప్పుడూ ప్రేమ ఆత్మీయతలతో కలిసుండేది ఫ్యామిలీ. ఇక మన భారతీయ సంప్రదాయంలో ఉమ్మడి కుటుంబాలు ప్రత్యేకం. మే 15అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం. మరి ఈరోజును ఎందుకు జరుపుకుంటారు.. 1983లో ఐక్యరాజ్య సమితి చూపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కుటుంబాల వైపు మళ్లింది. ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్, సోషల్ డెవలప్ మెంట్ కమిషన్ అప్పటి సెక్యూరిటీ జనరల్ కుటుంబాల సమస్యలు, వారి అవసరాల గురించి మరింత అవగాహన పెంచుకోవాలను కుంది. మే 29, 1985న ఆమోదించిన తీర్మానంలో కౌన్సిల్ సిఫారసు పై జనరల్ అసెంబ్లీ అభివృద్ధి ప్రక్రియలో కుటుంబాలు అనే అంశాన్ని కూడా చేర్చారు. డిసెంబర్ 1989లో ప్రతి సంవత్సరం మే 15న జరుపుకునే అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని ప్రకటించింది. ఉమ్మడి కుటుంబాల్లో వలె కలిసి మెలిసి ఉండే మనసు కానీ, మనుషులు కానీ లేకుండా పోయారు. పెండ్లయిన వెంటనే వేరు కాపురాలు పెట్టుకొని
జంటలుగా ఉండి కూడా మొబైల్ ఫోన్ పట్టుకొని ఒంటరైపోతున్నారు. సలహాలిచ్చే పెద్దవారు లేక, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు రాక, బాధలను పంచుకునే బంధువులు లేక ఒంటరిగా మారుతున్నారు. చిన్న సమస్యలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక్కడే ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యం తెలిసి వస్తున్నది. కుటుంబ వ్యవస్థతో మన సంస్కృతిని పిల్లలకు అందజేయడం, ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడం చేయాలి. ఇదే మానవీయ సమాజ ఉన్నతికి మూలం...అందుకు ప్రతి ఒక్కరూప్రతిన పూనాలి.

## టర్కీ కంపెనీలపై భారత్ కొరడా..

**న్యూఢిల్లీ:మే 16(రిపబ్లిక్ న్యూస్)**
పాకిస్థాన్‌కు టర్కీ మద్దతిస్తున్న నేపథ్యంలో, ఆ దేశానికి చెందిన కంపెనీలపై భారత్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. ప్రముఖ వ్యాపార సంస్థ అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్ ఓ టర్కీ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోగా, కేంద్ర ప్రభుత్వం మరో టర్కీ సంస్థకు ఇచ్చిన భద్రతా అనుమతులను ఉపసంహరించుకుంది. పహల్గామ్ ఉగ్రదాడులు, వాటికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం పాకిస్థాన్‌కు టర్కీ బాహాటంగా మద్దతు ప్రకటించడమే ఈ పరిణామాలకు కారణంగా తెలుస్తోంది.విమానాశ్రయ లాంజ్‌ల సేవలకు సంబంధించి టర్కీకి చెందిన డ్రాగన్‌పాస్ అనే సంస్థతో ఉన్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేస్తున్నట్లు అదానీ ఎయిర్‌పోర్ట్ హోల్డింగ్స్ (ఏఏహెచ్‌ఎల్) గురువారం ప్రకటించింది. "డ్రాగన్‌పాస్‌తో మా ఒప్పందం తక్షణమే అమల్లోకి వచ్చేలా రద్దు చేయబడింది. అదానీ యాజమాన్యంలోని విమానాశ్రయాల్లోని లాంజ్‌లలోకి డ్రాగన్‌పాస్ కస్టమర్లకు ఇకపై ప్రవేశం ఉండదు. అయితే, ఈ మార్పు వల్ల ఇతర ప్రయాణికుల లాంజ్ అనుభవాలపై ఎలాంటి ప్రభావం ఉండదు" అని ఏఏహెచ్‌ఎల్ ప్రతినిధి స్పష్టం చేశారు.
మరోవైపు, టర్కీకి చెందిన గ్రౌండ్ హ్యాండ్లింగ్ సంస్థ 'సెలెబీ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్'కు భారత విమానాశ్రయాల్లో మంజూరు చేసిన భద్రతా అనుమతులను కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. "జాతీయ భద్రత దృష్ట్యా డైరెక్టర్ జనరల్, బీసీఏఎస్‌కు దఖలుపడిన అధికారాల మేరకు సెలెబీ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇచ్చిన భద్రతా అనుమతులను తక్షణమే రద్దు చేస్తున్నాం" అని పౌర విమానయాన శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ముంబై విమానాశ్రయంలో సుమారు 70 శాతం గ్రౌండ్ ఆపరేషన్లను (ప్రయాణికుల సేవలు, లోడ్ కంట్రోల్, విమాన కార్యకలాపాలు, కార్గో, పోస్టల్ సేవలు, వేర్‌హౌస్, బ్రిడ్జ్ ఆపరేషన్లు) సెలెబీనే నిర్వహిస్తోంది.
ఈ విషయంపై కేంద్ర పౌర విమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ 'ఎక్స్'లో స్పందిస్తూ "భారత విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు అందిస్తున్న టర్కీ సంస్థ సెలెబీ నాస్ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌ను నిషేధించాలని దేశవ్యాప్తంగా అభ్యర్థనలు వచ్చాయి. సమస్య తీవ్రతను, జాతీయ ప్రయోజనాలను కాపాడాలన్న పిలుపును గుర్తించి, ఈ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకున్నాం. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సదరు కంపెనీ భద్రతా అనుమతులను రద్దు చేసింది. దేశ భద్రత, ప్రయోజనాలను కాపాడటమే మా ప్రథమ ప్రాధాన్యం" అని తెలిపారు.కొన్ని నివేదికల ప్రకారం, సెలెబీ సంస్థలో టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ కుమార్తె సుమేయే ఎర్డోగాన్‌కు పాక్షిక వాటాలున్నట్లు తెలుస్తోంది. ఆమె భర్త సెల్కుక్ బైరక్టార్, పాకిస్థాన్ భారత్‌కు వ్యతిరేకంగా ఉపయోగించిన బైరక్టార్ సైనిక డ్రోన్లను తయారు చేసే వ్యక్తి కావడం గమనార్హం. పాకిస్థాన్‌కు మద్దతు అనేది కేవలం టర్కీ ప్రభుత్వ విధానమే కాకుండా, ఇందులో ఎర్డోగాన్ కుటుంబం కూడా నేరుగా పాలుపంచుకుంటున్నట్లు ఈ పరిణామాలు సూచిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. 2008లో భారత విమానయాన రంగంలోకి ప్రవేశించిన సెలెబీ, అనతికాలంలోనే తన కార్యకలాపాలను విస్తరించింది.

# తీరిక లేని షెడ్యూళ్లతో నలిగిపోతున్న మిల్కీ



తీరిక లేని షెడ్యూళ్లతో నలిగిపోతున్న మిల్కీ 2005లో శ్రీ అనే చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసింది తమన్నా భాటియా. దాదాపు రెండు దశాబ్దాల కెరీర్ రన్ పూర్తి చేసింది. ఇలాంటి ఎగ్జయిటింగ్ కెరీర్ చాలా మంది సమకాలీన కథానాయికలకు లేదు. కెరీర్ పోరాటం సాగించలేక మిడిల్ డ్రాప్ అయిన కథానాయికలు ఉన్నారు. కానీ ముంబై టు హైదరాబాద్ తమన్నా జర్నీ ఇంట్రెస్టింగ్. చాంద్ షా రోషన్ తమన్నాకు హిందీలో డెబ్యూ మూవీ. ఆ తర్వాత శ్రీ సినిమాతో తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టి, హ్యాపీడేస్ తో సంతృప్తికరమైన విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా అగ్ర కథానాయకుల సరసన అవకాశాలు అందుకుంది. తెలుగు, తమిళంలో టాప్ హీరోయిన్ గా స్టార్ డమ్ అందుకున్న తమన్నా బాహుబలి లాంటి పాన్ ఇండియా సినిమాలోను నటించింది. అయితే తమన్నా కెరీర్ లో విజయాల కంటే ఫ్లాపులే ఎక్కువ. అందువల్ల ప్రతిసారీ తమన్నా పని అయిపోయింది! అంటూ మీడియాలో ప్రచారం సాగేది. కానీ అన్నిటినీ అధిగమించి కెరీర్ బెస్ట్ ఫేజ్ కి ఎదిగింది తమన్నా. టాలీవుడ్ కోలీవుడ్ లో అగ్ర హీరోలందరి సరసనా కథానాయికగా నటించింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత కూడా తమన్నా కెరీర్ బెస్ట్ ఫేజ్ ని ఆస్వాధిస్తోంది. ప్రస్తుత సంవత్సరంలో వరుసగా అరడజను ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉంది. ఇటీవల ఆజ్ కీ రాత్.. నషా వంటి ఐటమ్ నంబర్లతోను తమన్నా మెరుపులు మెరిపించింది. హిమ్మత్ వాలా, రైడ్ 2 తర్వాత అజయ్ దేవగన్ తో కలిసి %-%రేంజర్%-% లో నటిస్తోంది. అడవి నేపథ్యంలో ఇది భారీ యాక్షన్ ఎంటర్ టైనర్. అలాగే వేదా తర్వాత మరోసారి జాన్ అబ్రహం తో జతకట్టనుంది. సిద్ధార్థ్ మల్హోత్రా, వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జిత్ దోసాంజ్ లతో కలిసి రెండు వేర్వేరు ప్రాజెక్టులలోను నటిస్తోంది. వీటితో పాటు ఒక భారీ క్రేజీ వెబ్ సిరీస్ లోను తమన్నా భాగమైంది. కెరీర్ పరంగా ఇది బెస్ట్ ఫేజ్ అని తమన్నా భావిస్తోంది. టాలీవుడ్ లో ఓదెల 2 ఇటీవలే విడులైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పలువురు దర్శకులు తమన్నాకు స్క్రిప్టులు వినిపిస్తున్నారని సమాచారం. ఈ ఏడాది డిసెంబర్ తో తమన్నా 20 ఏళ్ల కెరీర్ ని దిగ్విజయంగా పూర్తి చేసుకోనుంది.




# హరిహరవీరమల్లు.. జూన్ 12న విడుదల

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న భారీ చిత్రం హరి హర వీరమల్లు. ఈ సినిమా విడుదల ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఎట్టకేలకు శుభవార్త అందింది. అన్ని అడ్డంకులను దాటుకొని జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతుంది. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన మొత్తం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో విడుదల అవుతుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పెద్దెత్తున విడుదల కానుంది. అమెజాన్ ప్రైమ్ దీని డిజిటల్ రైట్స్‌ను భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ హరి హర వీరమల్లు సినిమా గత కొన్నేళ్లుగా ఆలస్యమవుతూ వచ్చింది. హీరో పవన్ కళ్యాణ్ రాజకీయాల కారణంగా ఈ సినిమా షూటింగ్ నిరవధికంగా ఆగిపోవడంతో ఆలశ్యం అయ్యింది. కానీ ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ లో పాల్గొని పూర్తి చేశారు. మే 6, 2025న సినిమా చిత్రీకరణ ముగిసినట్లు- నిర్మాతలు ప్రకటించారు. గతంలో ఈ సినిమా మార్చి 28, మే 9 తేదీలలో విడుదల అవుతుందని పలు వార్తలు వచ్చినా.. పలు కారణాల వల్ల వాయిదా పడింది.

# ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్‌లో వార్-2

## 20న టీజర్ విడుదలకు సన్నాహాలు




:బాలీవుడ్‌లో ఇదివరకు సంచలన విజయం అందుకున్న యాక్షన్ స్పై థ్రిల్లర్ 'వార్'కు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'వార్ 2'. 2019లో విడుదలైన మొదటి భాగంలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ యాక్షన్ సీన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. ఇప్పుడు ఈ సీక్వెల్‌కి మరింత క్రేజీగా రూపొందించడానికి పాన్ ఇండియా స్టార్ ఎన్టీఆర్ రంగంలోకి దిగాడు. ఇది ఎన్టీఆర్‌కి బాలీవుడ్‌లో తొలి చిత్రం కావడంతోనే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని 'బ్రహ్మాస్త్ర' వంటి విజువల్ వండర్‌ని తెరపైకి తీసుకొచ్చిన అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రానికి సరికొత్త మేకింగ్  కథాంశం ఉండబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర ఎలా ఉండబోతుందనేది అభిమానుల్లో పెద్ద క్యూరియాసిటీగా మారింది. కొన్ని లీకుల ప్రకారం, ఆయన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని, అయితే అది పూర్తిగా విలన్ కాదని.. గ్రే షేడ్స్ కలిగిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని సమాచారం. కొత్త లుక్‌లో ఎన్టీఆర్ స్క్రీన్‌పై ఎలా కనిపిస్తాడన్నదే ఇప్పుడు ప్రధాన చర్చాంశం. ఇక ఈ సినిమాకు సంబంధించి టీజర్ విషయానికి వస్తే.. ఎన్టీఆర్ పుట్టినరోజు మే 20 సందర్భంగా చిత్ర యూనిట్ రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో ఉంది.

# ఫాల్కే బయోపిక్ కోసం తారక్-అమీర్ మధ్య పోటీ!

భారతీయ సినీ పితామహుడు దాదాసాహెబ్ బయోపిక్ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఫాల్కే పాత్రలో నటించడానికి ఇద్దరు నటులు ఆసక్తి చూపడంతో? సన్నివేశం రసవత్తరంగా మారింది. అనూహ్యంగా ఇద్దరి మధ్య పోటీ నెలకొంది. అంతిమంగా ఫాల్కే పాత్రలో నటించే అవకాశం ఎవరికి దక్కుతుంది? అన్నది తెలియదు గానీ... ఇద్దరు రేసులో ఉండటం మాత్రం అంతకంతకు ఆసక్తికరంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ పాల్కే పాత్రలో నితిక్ కక్కర్ తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. మేడ్ ఇన్ ఇండియా పేరుతో బహు భాషల్లో ఈ చిత్రాన్ని రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారుట. రాజమౌళి సమర్ప ణలో కార్తికేయ- వరుణ్ గుప్తా సంయుక్తంగా నిర్మించడానికి ముందుకొచ్చినట్లు ప్రచారం





జరుగుతుంది. అయితే ఇదే ప్రాజెక్ట్ గురించి అమీర్ ఖాన్ - రాజ్ కుమార్ హిరాణీలో మధ్య కూడా కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్నాయట. నాలుగేళ్ల క్రితమే ఈ స్క్రిప్ట్ పనులు హిరాణీ మొదలు పెట్టినట్లు సమాచారం. సితారే జమీన్ రిలీజ్ కాగానే అమీర్ సిద్ధంగ ఉండాలని కూడా హిరానీ ఆదేశించినట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరు గుతోంది. అక్టోబర్ నుంచి షూటింగ్ మొదలవుతుందని వినిపిస్తుంది. భారతదేశ స్వాతంత్ర పోరాట నేపథ్యం-భారతీయ సినిమాకు పడిన పునాదులు మేళవింపుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇలా ఒకేసారి ఇద్దరు హీరోలు ఒకే జీవితంలో నటించడానికి ముందుకు రావడం చిత్ర పరిశ్రమలో ఇదే తొలిసారి. హీరోల మధ్య ఎన్నడు ఇలాంటి క్లాష్ తెరపైకి రాలేదు. మహాభారతం విషయంలో అమీర్ ఖాన్-రాజమౌళి మధ్య క్లాష్ వచ్చింది. అయితే మహా భారతం చాలా పెద్దది కావడంతో? అది పెద్దగా హైలైట్ కాలేదు. ఎవరికి తగ్గట్టు వారు మహాభారతం తీసుకునే వెసులు బాటు ఉంది కాబట్టి పెద్దగా చర్చకు తెర తీయలేదు. కానీ ఇప్పుడు ఏకంగా బయోపిక్ పాత్ర విషయంలో క్లాష్ తలెత్తడం ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది.

# మంచు విష్ణు 'కన్నప్ప' కామిక్ బుక్ ఫైనల్ చాప్టర్ కాన్సెప్ట్ వీడియో విడుదల






డైనమిక్ స్టార్ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రమోషనల్ కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. టీజర్‌లు, పాటలు సినిమాపై పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పటికే యూఎస్‌లో విష్ణు స్టార్ట్ చేసిన కన్నప్ప ప్రమోషనల్ టూర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక, కన్నప్ప కథ అందరికీ తెలియాలనే ఉద్దేశంతో చిత్ర బృందం కామిక్ బుక్స్ రూపంలోకి తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. కామిక్ సిరీస్‌లోని మొదటి రెండు ఎపిసోడ్‌లకు మంచి స్పందన లభించింది. ఇప్పుడు మూడో అధ్యాయాన్ని విడుదల చేశారు. ఈ చివరి ఎపిసోడ్ తిన్నడు భావోద్వేగ, ఆధ్యాత్మిక పరివర్తనను సూచిస్తుంది. అతను ఒకప్పుడు దైవత్వం ఆలోచనను తిరస్కరిస్తాడు.. కానీ చివరికి శివుని భక్తుడిగా మారుతాడు. కన్నప్పగా మారడానికి అతని అద్భుతమైన ప్రయాణాన్ని ఈ మూడో అధ్యాయం వివరిస్తుంది. భక్తి, ప్రేమ, త్యాగం, విధితో నిండిన ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుంది.ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ఈ విజువల్స్, వీడియో అందరినీ అబ్బుర పరిచేలా ఉంది. ఇంతకు మించి అనేలా సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని టీం చెబుతోంది. విజువల్ ఎఫెక్ట్స్‌లో జాప్యం వల్లే ఈ మూవీని జూన్ 27కి వ్యూహాత్మకంగా మార్చారు. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ ఎపిక్ మూవీలో రెబల్ స్టార్ ప్రభాస్ గెస్ట్ రోల్ లో కనిపించనున్నారు. మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి స్టార్స్ కీలక పాత్రలు పోషించారు.

# రామాయణంలో మండోదరిగా కాజల్ ?



టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ఇటీ-వల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు- తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు- తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు. నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు- వార్తలు వస్తున్నాయి. కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉంది. 'మగధీర', 'డార్లింగ్', 'బృందావనం' వంటి తెలుగు చిత్రాలతో పాటు-, 'సింగం', 'స్పెషల్ 26' వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటు-కున్నారు. ఇప్పుడు 'రామాయణం' వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. రావణుడి పట్టపురాణిగా ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు- సమాచారం.

## "బీట్ ది హీట్" స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో

# అందర్నీ భాగస్వాములను చేయండి

### టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, మే, 16, రిపబ్లిక్ న్యూస్ :-**
ఈనెల 17వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఈ మాసం "బీట్ ది హీట్" (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నుండి స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ పటిష్ట అమలుపై జిల్లాధికారులు, సంబంధిత మండల అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా "బీట్ ది హీట్" (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి మాసం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను, థీమ్ లో పేర్కొన్న అంశాలను ప్రతి కార్యాలయంలో గోడకు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జనవరి మాసంలో నూతన సంవత్సర క్లీన్ స్టార్ట్, ఫిబ్రవరి మాసంలో సోర్స్–రిసోర్స్, మార్చి మాసంలో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం – పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం", ఏప్రిల్ మాసంలో ఈ–చెక్ కార్యక్రమాల ద్వారా పరిశుభ్రత చర్యలు చేపట్టామన్నారు. ఈ మే మాసంలో "బీట్ ది హీట్" (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములై ప్రభుత్వం జారీ చేసిన ప్రతిజ్ఞను ప్రజలందరి చేత చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.



వేడి ప్రభావాలను తగ్గించడానికి ట్రాఫిక్ కూడళ్లు, మార్కెట్‌లు, బస్ స్టాప్‌లు, మతపరమైన ప్రదేశాలు, ఇతర పబ్లిక్ కాంగ్రిగేషన్ పాయింట్‌ల వద్ద షేడెడ్ నెట్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భవనం వేడిని తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి రూఫ్‌టాప్ గార్డెనింగ్, ప్లాంటేషన్ కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. ఇండోర్ ఉష్ణోగ్రతలను తగ్గించడానికి ప్రభుత్వ కార్యాలయాలు, గృహాల పైకప్పులపై సోలార్–రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్‌లు వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నీటి సంరక్షణ కోసం పాఠశాలలు, కార్యాలయాలు మరియు ప్రభుత్వ భవనాలలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ల వెంబడి, పాఠశాల ప్రాంగణాలు, ఉద్యానవనాలు, బహిరంగ ప్రదేశాలలో చెట్ల పెంపకం డ్రైవ్‌లను నిర్వహించాలన్నారు. సీనియర్ సిటిజన్లు, పిల్లలు మరియు బహిరంగ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, హీట్ స్ట్రోక్‌ల నివారణ మరియు ప్రథమ చికిత్సలపై అవగాహన కల్పించాలన్నారు. జంక్షన్లు, ఉద్యానవనాలు, ఆలయ పరిసరాలలో పక్షులు మరియు విచ్చలవిడి జంతువుల కోసం నీటితో నింపిన మట్టి గిన్నెలను ఏర్పాటు చేయాలన్నారు. వేడిని తగ్గించడం, పారిశుద్ధ్యం మరియు ప్రజా సంక్షేమంలో నిమగ్నమై ఉన్న ఫ్రంట్‌లైన్ కార్మికులు, వాలంటీర్లు, %ూు+%లు మరియు %చీ+ూ%లు అందించిన సహకారాలను గుర్తించి బహుమతులను అందజేయాలన్నారు. పునరుత్పాదక శక్తి, వ్యర్థాల నిర్వహణ, వాతావరణంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దీర్ఘకాలిక పర్యావరణ స్పృహను పెంపొందించడానికి ఉపశమనాన్ని కలగజేయలన్నారు. ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీల కోసం ఎకో–కూల్ రూఫ్ టెక్నాలజీల వినియోగంతో పాటు సమ్మర్ డ్రైవ్‌లలో పబ్లిక్, ఇన్‌స్టిట్యూషనల్ ఈవెంట్‌లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించి, పునర్వినియోగ బాటిళ్లను ప్రోత్సహించాలన్నారు. పిల్లలలో వాతావరణ అవగాహన కలిగించడానికి "బీట్ ది హీట్" థీమ్‌పై పాఠశాల పోటీలు (డ్రాయింగ్, పోస్టర్–మేకింగ్, వ్యాసాలు) నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ మరియు గృహ స్థాయిలలో స్వయంగా చేసే పద్ధతులతో సహా నీటి సంరక్షణ అవగాహన ప్రచారాలను ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, ఆటోలు మరియు వాట్సాప్ ల ద్వారా హీట్‌వేవ్ అవేర్‌నెస్ పోస్టర్‌లు మరియు ఆడియో సందేశాలను ప్రచారం చేయాలన్నారు. ట్యాంకులను రీఫిల్ చేయడం, షేడెడ్ ఎన్‌క్లోజర్‌లను నిర్ధారించడం మరియు వాటి పరిస్థితిని పర్యవేక్షించడానికి పశువైద్య బృందాలను చేర్చడం ద్వారా గ్రామీణ మరియు పెరి–అర్బన్ ప్రాంతాలలో పశువుల కోసం నీరు ఉండేలా చూడాలన్నారు.

# వార్షిక కార్యాచరణ ప్రణాళికలను రూపొందించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, మే, 16, రిపబ్లిక్ న్యూస్ :-**
ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా అన్ని శాఖల వార్షిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి 2025–26 కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఓ వేణుగోపాల్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించాలని అన్ని శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా వ్యవసాయానికి సంబంధించి 50 ఎకరాల్లో సాగవుతున్న ప్రకృతి వ్యవసాయానికి అదనంగా మరో 25 ఎకరాలకు పెంచే ప్రణాళికలు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయాన్ని చేపట్టేందుకు ఇదివరకే 40 డ్రోన్స్ వినియోగించారని మరో 40 డ్రోన్ల వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. హార్టికల్చర్ కు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ లో భాగంగా కాపుకు వచ్చిన పండ్లకు కవర్స్ వేసే ప్రక్రియ చేపడితే అధిక దిగుబడి వస్తోందని ఆ దిశలో ప్రణాళికలు రూపొందించాలని ఉద్యాన శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్,



కలెక్షన్ సెంటర్ల వివరాలను నివేదికలో చేర్చాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి జిల్లాలో 77 వేల మంది దగ్గరే పశు సంపద ఉందని.. వీటిని లక్ష వరకు పెంచేలా చర్యలు తీసుకోవడంతో పాటు పాల ఉత్పత్తిని పెద్ద ఎత్తున పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్య శాఖకు సంబంధించి 63వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు సీడ్ ఉత్పత్తిని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మైనింగ్ కు సంబంధించి ఉపయోగంలో లేని మైనింగ్ పరిశ్రమలను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి ఎంఎస్ఎంఈ పార్క్ లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.
విద్యుత్ శాఖకు సంబంధించి పిఎం సూర్య ఘర్ ద్వారా కనెక్షన్లు అందజేసి లబ్ధిదారులను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం కుసుమ్ కు సంబంధించి 500 ఎకరాల భూసేకరణ పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఏపి టూరిజం స్టార్ హొటల్ కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని వాటి నిర్మాణానికి సాధ్య సాధ్యాలపై పరిశీలించి తదుపరి చర్యలు గైకొనాలని టూరిజం అధికారులను కలెక్టర్






ఆదేశించారు. అలాగే రవాణా, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే, హౌసింగ్, టిడ్కో, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి కల్పన, ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్, డిఆర్డిఎ, మెప్మా, డ్వామా, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, సివిల్ సప్లైస్, విద్యా, వైద్య మరియు ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, ఆర్టీసీ, ఫుడ్ సేఫ్టీ, ఎస్సీ కార్పోరేషన్ తదితర శాఖల కార్యాచరణ ప్రణాళికలను కలెక్టర్ పరిశీలిస్తూ చేర్చాల్సిన అంశాలపై సంబంధిత అధికారులను ఆదేశించారు.

# కేంద్రమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే

### నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక.

**కర్నూల్ ప్రతినిధి మే 16 (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు (మిడుతూరు పాణ్యం నియోజకవర్గంలో జరిగే స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మరియు పీ–4 మార్గదర్శి బంగారు కుటుంబం కార్యక్రమంలో భాగంగా ఈరోజు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలుకు రానున్న నేపథ్యంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు గాను శుక్రవారం ఓర్వకల్లు విమానాశ్రయంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును



పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకేతో ఎమ్మెల్యే స్వాగతం పలికారు. కర్నూలు కలెక్టర్ పి రంజిత్ బాష,ఎస్పీ విక్రాంత్ పాటిల్,కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టీటీడీ బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్ కేంద్ర మంత్రికి ఓర్వకల్లు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. తర్వాత కర్నూలులో సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

# ఆదివారం కళారాధన సర్వసభ్య సమావేశం

### కళాకారులు, కళాభిమానులు అందరికీ సభ్యత్వ ఆహ్వానం

### - నూతన కార్యవర్గ ఎన్నిక - కళారాధన రజతోత్సవ కార్యక్రమాల వార్షిక ప్రణాళిక

**నంద్యాల మే 16( రిపబ్లిక్ న్యూస్) :**
కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో నిర్వహించబడుతుంది. కళారాధనలో కొత్తగా చేరదలిచిన కళాకారులు,కళాభిమానులు ఈ సమావేశంలో సభ్యత్వం తీసుకునే అవకాశం ఉంటుంది. సభ్యత్వ రుసుము లేదు.
ఈ సర్వసభ్య సమావేశంలో కళారాధన రానున్న రెండు సంవత్సరాల కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది. కళారాధన స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల నుండి వచ్చే సంవత్సరం ఏప్రిల్ వరకు సంవత్సరం పాటు రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ఏటా నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలు కళా సాధన, ఆగస్టులో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే మాతృభూమికి కళార్చన కార్యక్రమాలతో పాటు రాష్ట్రస్థాయి లో నాటకోత్సవాలు, చిత్రలేఖన చిత్రకళ ప్రదర్శనలు, శాస్త్రీయ సంగీత నృత్య ఉత్సవాలు, కవి సమ్మేళనం అష్టావధానం భువన విజయం వంటి సాహితీ కార్యక్రమాలు భారీ స్థాయిలో నిర్వహించడానికి ఈ సర్వసభ్య సమావేశంలో ప్రణాళిక రూపొందించడం జరుగుతుంది. కళారాధన సభ్యులు, కళాకారులు, కళాభిమానులు ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి రవికృష్ణ డాక్టర్ మధుసూదన్ రావులు కోరారు

# నేడు ప్రధానితో లోకేశ్ భేటీ

### మోడీ అపాయింట్‌మెంట్‌తో హైదరాబద్ చేరిక

### ఉదయం ఇక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లనున్న మంత్రి

అమరావతి,**మే 16( రిపబ్లిక్ న్యూస్) :**ఏపీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హస్తిన పర్యటనకు సిద్ధం అయ్యారు.. శనివారం ఢిల్లీ వెళ్లనున్నారు. సాయంత్రం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం కానున్నారు. గతంలో రెండు సందర్భాల్లో మంత్రి నారా లోకేష్ ను ఢిల్లీకి రమ్మని ఆహ్వానించారు ప్రధాని మోడీ.. దీంతో, ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ అడిగారట లోకేష్.. ఇక, ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ ఖరారు కావడంతో.. హస్తినబాట పట్టనున్నారు.. సాయంత్రం కలవాలని ఢిల్లీ నుంచి పిలుపు రావడంతో.. రేపు ప్రధాని మోడీతో నారా లోకేష్ సమావేశం అవుతున్నారు.. అనంతపురం జిల్లా పర్యటన ముగించుకున్న మంత్రి నారా లోకేష్.. ప్రధాని నరేంద్ర మోడీతో అపాయింట్‌మెంట్ కన్ఫర్మ్ కావడంతో హుటా హుటిన హైదరాబాద్ బయల్దేరారు.. ఉదయం హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లనున్నారు.. ఇక, రేపు సాయంత్రం ప్రధాని మోడీతో సమావేశం కాబోతున్నారు మంత్రి నారా లోకేష్.. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీ–డీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలో ఉండగా.. కేంద్రంలోనూ ఎన్డీఏ సర్కార్‌లోనూ టీ–డీపీ కీలకంగా ఉంది.. ఈ మధ్యే అమరావతి రీలాంచ్ కోసం ఏపీలో పర్యటించిన ప్రధాని మోడీ.. ఇప్పుడు మంత్రి నారా లోకేష్‌తో ఏ అంశాలపై చర్చించనున్నారు అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, కడపలో జరగనున్న మహానాడులో పార్టీలోనూ నారా లోకేష్‌కు మరింత కీలక బాధ్యతలు కట్టబెడతారనే చర్చ సాగుతోన్న వేళ.. ఈ భేటీ–కి మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

# నూతన వధూవరులు జీవితాంతం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

### నిండు మనసుతో కొత్త జంటలను ఆశీర్వదించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్





**కర్నూలు, ప్రతినిధి మే 16 (రిపబ్లిక్ న్యూస్)**
తన జన్మదిన సందర్భంగా పెళ్లి చేసుకున్న జంటలందరూ జీవితాంతం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక మౌర్య ఇన్ కాంప్లెక్స్, పరిణయ ఫంక్షన్ హాల్ నందు ఈరోజు వివాహం చేసుకున్న జంటలందరికీ టీజీ కుటుంబ సభ్యులందరూ తమ ఆశీర్వాదాన్ని అందజేశారు. పెళ్లి చేసుకున్న 75 జంటలకు ఒక్కొక్క జంటకు 80వేల రూపాయలు చొప్పున డీడీలను, చెక్కులను రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వారు ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా ఆరోగ్యంగా ఉంటూ సంసారాన్ని చక్కదిద్దుకోవాలన్నారు. తన కుమారుడు మంత్రి భరత్ తో పాటు కుటుంబ సభ్యుల సహకారం ఉన్నందునే తాను సేవా కార్యక్రమాలు నిర్వహించగలుగుతున్నాననీ అన్నారు. తాము చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల్లో ఎటువంటి రాజకీయ లబ్ధిని కోరుకోవడం లేదని, రాజకీయాల్లోకి రాక ముందు నుంచి కూడా తాము ఎన్నో కార్యక్రమాలు చేసామని టీజీ తెలిపారు. స్థానికంగా ఉంటూ ఇక్కడి ప్రాంత ప్రజల అభివృద్ధికి తమ వంతుగా సహకారం అందించాలన్నదే తమ కుటుంబ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. మంత్రిగా టీజీ భరత్ కూడా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో రాజకీయాల్లోకి వచ్చారని, మంత్రిగా కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. పరిశ్రమలు రాకుండా కొంతమంది అడ్డుపడుతున్నారని, వారి గురించి తెలుసుకొని అటువంటి వారికి దూరంగా ఉండాలన్నారు. పరిశ్రమల రాకతో ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తద్వారా ఆ ప్రాంతం అంతయు అభివృద్ధి చెందుతుందని టీజీ వెంకటేష్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరైతే ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారో అటువంటి వారిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి టీజీ రాజ్యలక్ష్మి, శ్రీమతి టీజీ శిల్ప, టీజీ కుటుంబ సభ్యులు సునీల్, కృష్ణజోష్ణ, రవిరాజ్, మౌర్య తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com